సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం | 15 డిసెంబరు 2023 | పేజీలు 13

354 సర్వే నెంబర్లో రూ.కోట్లు విలువచేసే ఎకరా భూమి కబ్జా



## లేని రోడ్డు పేరుతో ప్రభుత్వ భూమికి ఎసరు..

- ఎదురు తిరిగి ప్రశ్నించిన వారిపై వైసీపీ నాయకుల బెదిరింపులు
- ప్రభుత్వ భూములు కాపాడుకోలేక చేతులెత్తేసిన అధికారులు
- ప్లాట్లు వేసి అమ్మకానికి సైతం సిద్ధం చేస్తున్న వైనం
- మలక వేముల క్రాస్ వద్ద వెలుగు చూస్తున్న భూ బాగోతం

# నిశ్శబ్దంగా.. భూ దోపిడి!!

ధర్మవరం (ముదిగుబ్బ) మేజర్ న్యూస్ :

**అధికారం చేజారిపోయే పరిస్థితులు కనిపిస్తున్నట్టున్నాయో ఏమో.. ఉండే ఈ కొద్ది రోజుల్లో నైనా అడ్డదారులు తొక్కియినా సరే, జేబులు నింపుకోవాలని తలచిన ట్లుంది అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు. మున్ముందు భవిష్యత్తు తరాల కోసం ఉండాల్సిన ప్రభుత్వ భూములపై వారి కన్ను పడింది. ఆ భూములను ఎలాగైనా దొబ్బేసి కోట్లాది రూపాయల వెనుకేసుకోవాలని తలచారు.**

ఆసుపత్రికి ఆనుకునే ఉండే ఈ భూమిని ఏడాది క్రితమే కబ్జా చేయాలని విపలయత్నం చేసి కాలం కలిసి రాకపోవడంతో కొన్నాళ్లు వేచి చూసిన అధికార పార్టీ నేతలు ఎలాగైనా ఆ భూమిని కాజేయాలని లేని రోడ్డు పేరుతో భూ దందాకు తెర లేపారు. 354 సర్వే నెంబర్ లో రూ. కోట్లాది రూపాయల విలువ చేసే ఒక ఎకరా ప్రభుత్వ భూమికి మధ్యలో ఏకంగా 60 అడుగుల రోడ్డు వేసేశారు. ఈ రోడ్డుకు ఇరువైపులా ప్లాట్లు వేసి అమ్మకాలు నిర్వహించడం ద్వారా అటు తమ భూములకు రోడ్డు ఇటు ప్లాట్ అమ్మకాలు అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం వెరసి రెండు విధాలుగా లబ్ధి పొందడానికి పన్నాగం పన్నారు. వీటి ద్వారా తమ భూముల్లోకి 60 అడుగుల రోడ్డు వేయించుకోవడం ద్వారా తమ భూములు విలువ పెంచుకోవడం రెండోది మిగిలిన భూమిని తమ సొంత సర్వే నంబర్ల ద్వారా క్రయ

04 పేజీలో




# కూ'డేర్'లో..అవినీతి కేకలు!!

- విద్యా, రెవెన్యూ శాఖలో హద్దులు దాటి..
- కళ్లెదుటే కబ్జాలు ప్రశ్నించలేని స్థితిలో ప్రతిపక్షాలు...

- కలవారికే అసైన్మెంట్ కమిటీ పేరుతో భూదానాలు..
- చోద్యం చూస్తున్న ఆయా శాఖల ఉన్నతాధికారులు

04

కూడేరు రూరల్,మేజర్ న్యూస్:

ఎందు వెతికినా ఆయా శాఖల్లో ఎందెందు వెతికినా ఆ కొందరు అవినీతిపరుల కారణంగా ఉరవకొండ నియోజక వర్గం కూ"డేరు "గానే కూతలు పెడుతోంది ఇక్కడ అవినీతి. ఆ శాఖ, ఈ శాఖ అనే తేడా లేదు కొందరు అధికారులు బరితెగించి మరీ అక్రమ సంపాదన కోసం అర్రులు చాచారు. రెవెన్యూ, విద్యావ్యవస్థలో హద్దులు దాటి మరి అవినీతి చేస్తూ ఉండడం ఇక్కడి మరో విశే షం. ఈ మండలంలో కళ్లెదుటే కబ్జాలు జరుగుతు న్న, ప్రభుత్వ శాఖలో ఉన్న పలువురు ఉద్యోగులు ప్రభుత్వ భూములు హస్తగతం చేసుకుంటున్నా, నిబంధనలకు విరుద్ధంగా విద్యా వ్యవస్థ నడుస్తున్నా ముక్కు సూటిగా ప్రశ్నించలేని ప్రతిపక్షం కారణంగా పేదలకు భూములు దక్కాల్సిన అసైన్మెంట్ కమిటీ లోను కలవారికి స్థానికంగా ఉన్న పాలకులకే ఎకరాలకు, ఎకరాలు అప్పగిస్తూ మరింత ధనవంతులను చేస్తున్నారని పక్కా విశ్వసనీయ సమాచారం. గతంలో ఓ అసిస్టెంట్ కలెక్టర్ దొంగ పాస్ పుస్తకాలను గుర్తించి 1717కు పైగా రద్దు కూడా చేయించారు,

# విధ్వంసం కావాలా.. సుపరిపాలన కావాలా?



భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

- ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే టీడీపీ లక్ష్యం
- అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తాం

ధర్మవరం మేజర్ న్యూస్ :

ప్రస్తుతం జరుగుతున్న విధ్వంసం, అవినీతి, దౌర్జన్య పాలన కావాలో లేక సుపరిపాలన అందించే తెలుగుదేశం పార్టీ పాలన కావాలో నిర్ణయించు కునే సమయం వచ్చిందని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోని కత్తేకొట్టాల, మోటుమర్ల, నిమ్మలకుంట గ్రామాల్లో ఆయన బాబు ష్యూరిటీ–భవిష్యత్‌కు గ్యారెంటీ

03



పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజలతో

# మర్యాదగా మెలగండి..

ప్రొఫెషనల్ గా వ్యవహరించండి

జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం వైద్యం , మేజర్ న్యూస్

అనంతపురం పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు జిల్లాలోని సి.ఐ, ఆపైస్థాయి పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, పోలీసు స్టేషన్ల నిర్వహణ, శాంతి భద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై సమీక్ష చేశారు. గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు త్వరితగతిన ముగించి కోర్టుల్లో నంబర్లు తీసుకోవాలన్నారు. గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా నిందితులకు శిక్షలు

మిగతా 02



నేటి నుంచి జిల్లాలోని

# అన్ని అంగన్వాడీ కేంద్రాలు పనిచేయాలి

మండల స్పెషల్ ఆఫీసర్లు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి

జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

పుట్టపర్తి మేజర్ న్యూస్: నేటినుండి జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు 100 శాతం ఉదయం 9 గంటలకే పనిచేయాలని, అందుకు జిల్లాలోని వివిధ శాఖలలో పనిచేయుచున్న మహిళా సిబ్బందికి విధులు నిర్వహించుటకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయుచున్నామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తల, సహాయకుల సమ్మె వలన ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల సమ్మె కారణంగా అత్యంత అణగారిన వర్గాలకు చెందిన

మిగతా 03

### ఫాతెహా క్వానీ కార్యక్రమంలో - హీరాపురం ఫయాజ్ బాష

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడపత్రి పట్టణంలోని మెయిన్ రోడ్ లో ఉన్న పకీరుల జెండా కట్ట వద్ద ఫాతిహా కానీ కార్యక్రమం గురువారం ఫకీర్లు ఏర్పాటు చేశారు. ఈ



కార్యక్రమంలో పకీరుల ఆహ్వానం మేరకు వైయస్సార్సీపీ రాష్ట్ర నాయకులు, ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం పకీరులు సన్మానం చేశారు.

## వ్యక్తి ఆత్మహత్య విఫలయత్నం..

### - కాపాడిన పోలీసులు



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** :బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని దేవరకొండ పైకి గురువారం ఓ వ్యక్తిఎక్కి, కిందికి దూకాడు... గమనించిన వాచ్మెన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతోబ్లూ కోడ్ పోలీసులు శ్రీనివాసులు, వీర నారప్ప వెంటనే స్పందించి ముళ్లపదల్లో రెండు బండరాళ్ల మధ్య ఇరుక్కున్న బాధితుల్ని బయటకు తీశారు. తలకు మరియు కాళ్లకు రక్తస్రావం కావడంతో 108 కి ఫోన్ చేసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితునిది అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామము ఆకులేటి రమేష్ బాబు అని, ఆత్మహత్యాయత్నానికి కుటుంబ కలహాలే కారణమని బాధితులు పేర్కొన్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహంకు

## దరఖాస్తుల ఆహ్వానం

### సాంఘిక సంక్షేమ శాఖ మధుసూదన్ రావు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా బలహీనమైన,వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వం 'జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింద నీ, ఈ పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ జేడి మధుసూదన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీ నిర్వహించే ప్రిలిమ్స్ , మెయిన్స్ పరీక్షల్లో అర్హత సాధించిన వారి కోసం నగదు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.1,00,000 నగదు ప్రోత్సాహకం , మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.50,000 నగదు ప్రోత్సాహకం అందిస్తారనీ తెలిపారు. 2023లో నిర్వహించిన మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థులకు 50 వేల రూపాయల నగదు ప్రోత్సాహకం కోసం ఇప్పుడు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.అభ్యర్థులు జ్ఞానభూమి. ఏపీ. జిఓవి. ఇన్ పోర్టల్లో అందించిన వెబ్ లింక్ ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తును సమర్పించాలనీ తెలిపారు. పోర్టల్లో ఈనెల 19 వరకు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని జెడి తెలిపారు.

### సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్లకు ఏఐటీయూసి, సిఐటియు, ఐఎఫ్టియు యూనియన్ల నాయకుల మద్దతు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** తహశీల్దార్ కార్యాలయంలో అంగన్వాడి వర్కర్స్ మూడు యూనియన్లు కలిపి ఏఐటీయూసీ, సిఐటియు. ఐఎఫ్టియు యూనియన్ల రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిరవధిక సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడి యూనియన్లకు మద్దతుగా ఏఐటీయూసీ మండల అధ్యక్షులు తలారి సురేష్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, బండయ్య గౌడ్ తదితరులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల అధ్యక్షులు తలారి సురేష్ మాట్లాడుతూ ప్రధానంగా అంగన్వాడి వాళ్లకి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు మేరకు గ్రాడ్యుటి ఇవ్వాలని, రాజకీయ ఒత్తిడిని తగ్గించాలని అధికారుల ఒత్తిడి తగ్గించాలని, పెండింగ్లో ఉండేటువంటి ఇంటి అద్దె బిల్లులు వేయాలని, గ్యాస్ బిల్లులు ఇవ్వాలని వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక మైనటువంటి డిమాండ్లతో నిరవదిక సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడి వాళ్లకు ఏఐటియూసి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భవిష్యత్తులో జరగబోయే ఏ కార్యక్రమానికైనా ఏఐటియుసి ముందుండి నడుస్తాదని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఉచి ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు మహాలక్ష్మి, వైజయంత, దాదాభి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

### కుందుర్పి ఎస్సైగా వెంకటస్వామి బాధ్యతల స్వీకరణ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి నూతన ఎస్సైగా వెంకటస్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. గతకొద్ది కాలంగా ఖాళీగా ఉన్న కుందుర్పి పోలీస్ స్టేషన్ కు రెగ్యులర్ ఎస్ఐ లేకపోవడంతో మండలంలో అనేక సమస్యలపై పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు ఉరవకొండ నుండి బదిలీపై వచ్చిన వెంకటస్వామి గురువారం నాడు బాధ్యతలు స్వీకరించారు.

## అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలి

### మాజీ జడ్పీటీసీ రామలింగారెడ్డి

**-3వరోజు కొనసాగుతున్న వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె**

**-మద్దతు తెలిపిన తెదేపా, సిఐటియు**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్** :మండలకేంద్రంలో రాష్ట్రంలో ఉన్న లక్షమంది అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్ల వేతనాలు, గ్రాట్యూటీ తదితర సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిశు సంక్షేమ పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతూ ఈ నెల 12వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ప్రారంభించిన నిరవధిక సమ్మె గురువారానికి మూడవ రోజుకు చేరింది.

ఇందులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెకు తెదేపా మరియు సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాట్యూటీ తో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఐసిడిఎస్కు నిధులు పెంచాలని, ప్రీ స్కూలును బలోపేతం, నూతన విద్యా విధానం రద్దు, సంక్షేమ పథకాలు అమలు,వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ అశోక్ కుమార్, లక్ష్మి నారాయణ, కేశన్న,తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి,, చదళ్ళ నారాయణస్వామి, బాబయ్య, దాసి,నరసింహుదు, టోపీ బాషా సిఐటియు మండల కార్యదర్శి సి.నాగేంద్ర, రైతు సంఘం మండల నాయకులు సంజీవరెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ నాయకురాలు కాత్యాయని తులసి,రత్న,విమల, సుభాషిణి, విజయ కుమారి, గూడూరు సరళ,గీత, లలిత పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా మెలగండి..

మొదటి పేజీ తరువాయి



పడేలా చర్యలుండాలి. కేసులు వీగిపోకూడదు. నిందితులకు శిక్ష... బాధితులకు న్యాయం జరగాలంటే ... నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశానిర్దేశం చేశారు. చీటింగ్ కేసులు, దొంగతనాల కేసుల ఛేదింపునకు కృషి చేయాలి...ఎన్ బి డబ్ల్యులు పక్కాగా అమలు చేయాలన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా వేయండి. సత్ప్రవర్తనతో మెలగాలని సూచించాలని అన్నారు. జిల్లా ప్రశాంతత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం హోదాలు మరచి అందరం కలిసి సమిష్టిగా పని చేద్దాం. విధులు సమర్థవంతంగా నిర్వర్తిద్దాం అని అన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో చిన్న సమస్యలు సైతం తలెత్తకుండా అప్రమత్తంగా పని చేయాలన్నారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి. విజిబుల్ పోలీసింగ్ పెంచాలి. బీట్స్ రీ ఆర్గనైజ్ చేయాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలను ఆపాలి. ఇసుక, అక్రమ మద్యంకు తావుండ కూడదు. డాబాల్లో మద్యం తాగేందుకు అనుమతి ఇవ్వొద్దు. గంజాయిపై నిఘా ఉంచాలి. ఎక్కడా విక్రయాలు జరుగకూడదు. పొరుగు రాష్ట్రం నుండీ వచ్చే అక్రమ పెట్రోల్ అమ్మకాలు నియంత్రించాలన్నారు. జిల్లాలో మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగులకు తావుండకూడదు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలను పక్కాగా వినాలి. చట్ట పరిధిలో న్యాయం చేయాలన్నారు. సామాన్య ప్రజల సమస్యలు/ బాధలను సులువుగా తీసుకోవద్దు. ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోండి అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, మహిళా సమస్యలు, అఘాయిత్యా లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వీటి నియంత్రణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాల న్నారు. బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్, చైల్డ్ డ్రాపవుట్స్ పై మహిళా పోలీసులు దృష్టి పెట్టి నిరోధక చర్యలకు సహకరించా లన్నారు. ఈ సమావేశంలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, డీఎస్పీలు ఆంథోనప్ప, సీఎం గంగయ్య, యు.నరసింగప్ప, బి.వి.శివారెడ్డి, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, జిల్లా పోలీసు పరిపాలనాధికారి శంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లాలోని సి.ఐ లు, ఆర్ ఐ లు, డిపిఓ సిబ్బంది, పాల్గొన్నారు.

### 'గడప-గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం జి కొట్టాల



గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వైస్ ఎంపీపీ ప్రభావతి, మాజీ సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటు వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు వెళు _న్నా జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తూ ముందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎంపిడిఓ వెంకటనారాయణ, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ నైరుతిరెడ్డి, గుంతకల్లు నియోజకవర్గం అధికార ప్రతినిధి దశరథ్ రెడ్డి, ఎంపిపి మాధవి, సీనియర్ నాయకులు మల్లికార్జున శాస్త్రి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, కౌన్సిలర్ సుధాకర్, సింగిల్ విండో అధ్యక్షులు సుంకిరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోమిరెడ్డి, గోవిందు నాయక్, మోహన్, జయరామిరెడ్డి, జి కొట్టాల గ్రామ వైఎస్సార్సిపి నాయకులు రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సతీష్, బండారు గోపాల్, మాజీ ఎంపిటిసి రంగనాయకులు, వాల్మీకి రామాంజనేయులు, కళ్యాణ్, వివిధ గ్రామ సర్పంచులు, గ్రామ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

### గొడిసిలపల్లి కడియాల వారి వివాహ వేడుకలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపీఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ మండలం గోడిసిలపల్లి



గ్రామానికి చెందిన కడియాల వారి పెళ్లి వేడుకలకు కృష్ణమ్మ, గోవిందరెడ్డి ఏకైక కుమారుడు కే. తిప్పారెడ్డి వెడ్స్ నిఖిత రెడ్డి వివాహ వేడుకలకు ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి మరియు రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఉంతకల్లు శ్రీ పాండురంగస్వామి కల్యాణ మండపంలో వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను మూడు ముళ్ళతో ముడిపడిన మీ పవిత్ర బంధం నిండు నూరేళ్లు ఆనందమాయంగా ఉండాలని ఆశీర్వాదించారు. కడియాల వారి వివాహ వేడుకల కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ రామక్రిష్ణ రెడ్డి, ఎర్రగుంట బండి బసవరాజు, కడియాల శివారెడ్డి, వైస్సార్సీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### కణేకల్ టౌన్ కన్వీనర్ టి.కేశవరెడ్డి మాతృమూర్తి పాడెమోసిన ఎమ్మెల్యే కాపు

**కణేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం వైఎస్సార్సిపి కణేకల్ టౌన్ కన్వీనర్ టి. కేశవరెడ్డి మాతృమూర్తి టి. లక్ష్మీదేవి అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున స్వర్గస్తులయ్యారు. తన యొక్క అంతక్రియల కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొని పాడేను మోసి స్మశాన వాటిక వరకు వెళ్లి అంతక్రియలు ముగింపు



అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్పు ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యేతో పాటు, స్థానిక మరియు మండల పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# విధ్వంసం కావాలా.. సుపరిపాలన కావాలా?

మొదటి పేజీ తరువాయి



కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికీ వెళ్తూ మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన పథకాలను వివరించారు. ఇంట్లో ఎవరెవరికి సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉంది.. దాని ద్వారా కలిగే లబ్ధి ఎంత అన్నది తెలియజేశారు. రైతులు, మహిళలకు, యువతకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని శ్రీరామ్ అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. వారందరికీ అమ్మకు వందనం, ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం కచ్చితంగా అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలా ఏవో సాకులు చూపుతూ పథకాలు ఎగ్గొట్టే పరిస్థితి ఉండదన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అంతే కాకుండా ధర్మవరం నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్నది.. అలాగే ఏ గ్రామానిక ఏది అవసరం అన్నది ఇప్పటికే ఒక ప్రణాళికతో ఉన్నామన్నారు. సంక్షేమంతో పాటు సమగ్రాభివృద్ధి ఒక్క టీడీపీతోనే సాధ్యమని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, మాజీ ఎంపీపీ మద్దిలేటి, మహేష్ చౌదరి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు, మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, రాంపురం శీన, విజయ సారథి చౌదరి తో పాటు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగనవాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం - సిఐటియు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండలం కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద మూడవ రోజు అంగనవాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యిందన్నారు. అంగనవాడీల సమ్మెను నిర్వీర్యం చేయడానికి అధికార యంత్రాంగం ఒత్తిడి చేస్తున్న ఎక్కడా కూడా తలొగ్గే పరిస్థితి లేదన్నారు. అంగనవాడీల న్యాయ బద్ధమైన డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులుగా అంగనవాడీల కార్యకర్తలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నం ప్రభుత్వం స్పందించకపోవడం దారుణం అని అన్నారు. ఇప్పటికైన స్పందించి సమస్యలను పరిష్కరించెడ విధంగా చూడాలాని లేని పక్షంలో పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ, మండల కార్యదర్శి అపర్ణ, అధ్యక్షురాలు ద్రాక్షయణి, సెక్టార్ లీడర్స్ విశాలక్షి, కామాక్షి, సరస్వతి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## తండ్రి జ్ఞాపకార్థం అన్నదానం చేసిన కానిస్టేబుల్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో విధులు నిర్వహిస్తున్నటువంటి కానిస్టేబుల్ రవి, మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులకు దేవాలయంలో గురువారం అన్నదానం ఏర్పాటు చేశారు. కానిస్టేబుల్ రవి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి మాలధారణ చేసిన వారికి అన్నదానం చేయాలని అనుకున్న అందులో భాగంగానే, పామిడి పట్టణంలో ఉన్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానం చేశాను, రాబోయే రోజుల్లో కూడా దేవాలయంలో అన్నదానం కోసం ఎప్పుడైనా నా అవసరం ఉంటే వెంటనే తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధరించిన గురు స్వాములు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సచివాలయం నిర్మాణ పనులు తనిఖీ చేసిన డిఈ అరుణ్ కుమార్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బెలుగుప్ప, శిర్పి, ఎర్రగుడి గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయాలు ఆర్‌బికెలను, వెల్నెస్ సెంటర్లను ఉరవకొండ డిఇ అరుణ్ కుమార్ తనిఖీ చేశారు. అనంతరం కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా గ్రామ సచివాలయం ఆర్‌బికే వెల్నెస్ సెంటర్ త్వరగా పూర్తి చేసి వాటికి సంబంధించిన అధికారులకు అందజేయాలని తెలిపారు. అలాగే పూర్తి చేసిన పశు వైద్యశాలను తనిఖీ చేశారు. మండల ఏఈ సుధాకర్ కు గ్రామ సచివాలయ ఇంజనీర్ల గోవర్ధన్, చంద్రకాంత్, రాజశేఖర్, నాగార్జునలకు వర్క్ ఇన్స్పెక్టర్ రంగన్నకు సచివాలయం ఆర్‌బికే త్వరగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని వారికి సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# న్యాయమైన కోరికలను ప్రభుత్వం ఆమోదించాలి

**యాడికి, మేజర్ న్యూస్ :** న్యాయపరమైన కోరికలు తీర్చాలంటూ గత మూడు రోజులుగా స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు నిరవధిక సమ్మెను గురువారం కొనసాగించారు. ఇలా ఉంటే గురువారం మధ్యాహ్నం మండల విద్యాధికారి కాశప్ప, ఎంపీడీవో లక్ష్మీనారాయణ నిరవధిక సమ్మె వద్దకు వచ్చి మీరు సమ్మె చేయడం మేము వద్దనలేదని అయితే కనీసం అంగన్వాడి కార్యాలయాల తాళాలు ఇవ్వాలని కనీసం చిన్నపిల్లలకు భోజన సదుపాయమైన కల్పిస్తామని ఎంఈఓ కాశప్ప కోరారు. అంగన్వాడీ కార్యకర్తలు తాళాలు ఇచ్చే ప్రసక్తి లేదని అంతగా అయితే ఎలిమెంట్ స్కూల్లో భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. కదా అక్కడ అంగన్వాడికి సంబంధించిన చిన్న పిల్లలకు భోజనాలు పెట్టండి ఉచిత సలహా ఇచ్చారు. సుమారు గంటసేపు అంగన్వాడి కార్యకర్తలకు అధికారులు తాళాలు అడిగినా వారు లేదనడంతో చేసేదేమీ లేక అధికారులు వెనుతిరిగారు. అనంతరం



వీరికి మద్దతుగా తెలుగుదేశం పార్టీ కులశేఖర్ నాయుడు, జనసేన పార్టీ కన్వీనర్ సునీల్ మద్దతు పలికి వారి న్యాయమైన కోరికలు తీర్చాలంటూ వేల కోట్ల రూపాయలు వైయస్సార్ జేబు లేకపోతున్నాయి. కనీసం కష్టపడే వారికి ఆ మటుకు పెంచలేరా అంటూ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఏపీ ఫైబర్ నెట్ చందు, తాంద్ర విక్రమ్, విశ్వనాథ్, సుబహాన్ తో పాటు జనసేన వెంకటేష్, జాకీర్ బాబు, అల్లా, ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ టీచర్ల సమ్మెకు బెలుగుప్పలో సంఘీభావం ప్రకటించిన ఎంఆర్సి కాంట్రాక్ట్ ఉద్యోగులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్ల నిరవదిక సమ్మెలోభాగంగా గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా మండల అంగన్వాడీ టీచర్లు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్సి కాంట్రాక్ట్ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. అనంతరం ఎంఆర్సి కాంట్రాక్ట్ ఉద్యోగులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, అంగన్వాడీలకు చాలీచాలని జీతాలు ఇస్తున్నారని, అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనము 26 వేల రూపాయలు పెంచాలని, అంగన్వాడీలకు మద్దతు ప్రకటిస్తున్న ఎంఆర్సి కాంట్రాక్ట్ ఉద్యోగులు మేము కూడా ఈ నెల 20 నుంచి సమ్మెకు వెళ్తామని మీకు మేము ఎలాగ మద్దతు ప్రకటించామో మీరు కూడా మాకు అలాగే మద్దతు ప్రకటించాలని తెలిపారు. అలాగేవీరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని ఎంఆర్సి కాంట్రాక్ట్ ఉద్యోగులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి కాంట్రాక్ట్ ఉద్యోగులు శంకర్ నారాయణ, చిరంజీవి, ఎర్రి స్వామి, కృష్ణవేణి, రాముడు కార్యదర్శి సత్యవతి, సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, రాధా, తిలోత్తమ, మారుతమ్మ, అలివేలమ్మ, ఈశ్వరమ్మ , కరిబసమ్మ, చంద్రకళ, మరియు 62సెంటర్ల టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## రూ.25వేలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం తిలక్ నగర్ కు చెందిన కార్ డ్రైవర్ గురు ప్రసాద్‌కు పెరల్స్ వ్యాధితో బాధపడుతూ ఆయన ఆరోగ్యం బాగా లేకపోతే సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి గుంతకల్లు జీప్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో వారి స్టాండ్ దగ్గర వెళ్లి ఆయనను ఓదార్చి రూ.25వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఎమ్మెల్యే వైవిఆర్ కు కారు డ్రైవర్లు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు మల్లికార్జున శాస్త్రి, కౌన్సిలర్ లింగన్న, సచివాలయం మండల కన్వీనర్ గోవింద నాయక్, మండల నాయకులు సోమిరెడ్డి, టాక్సీ డ్రైవర్లు పటేకర్ మరియు కురుబ ఎర్రిస్వామి, లింగారెడ్డి, ఆయనతోపాటు కార్ డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## నేడు మండల స్థాయి "జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం" పాల్గొననున్న కలెక్టర్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం నిర్వహిస్తామని మండల తహశీల్దార్ దాసరి ఓబులేసు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ వాసవి కళ్యాణ మంటపంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించబడునని, ఈ కార్యక్రమంనకు జిల్లాలో గల అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు హాజరవుతారని, కావున జగనన్నకి చెబుదాం స్పందన కార్యక్రమంను మండల ప్రజలు సద్వినియోగము చేసుకోవాలని తహశీల్దార్ తెలిపారు.

## వైసిపి టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి తల్లి మృతి

### నివాళులర్పించిన ఏపీఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి

**కణేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ పట్టణంలో వైసీపీ టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి తల్లి లక్ష్మీదేవి స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకొన్న ఏపీఐఐసి చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి లక్ష్మిదేవి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి కేశవరెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు ఓదార్పు, ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమం కణేకల్ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేటినుండి జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి

బాలింతలు, పసిపిల్లలు, చిన్నారులు, గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం నిలిచిపోయే ప్రమాదం ఉందని, అందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై సంబంధిత మండల అధికారులు, ఐకెపి సిబ్బంది, మహిళా పోలీసులు, రేపటినుండి ఆయా అంగన్వాడి కేంద్రాలలో విధులు నిర్వహించాలని ఆదేశించారు. మండలాల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోల పర్యవేక్షణలో అంగన్వాడి కేంద్రాలు పని చేయాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రం తాహసిల్దార్ పర్యవేక్షణలో కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. పాఠశాల అనుబంధంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలకు మధ్యాహ్న భోజనం ఏజెన్సీకే కార్యక్రమాలు చేపట్టే విధంగా డిఇఓ మరియు ఐసిడిఎస్. పిడి ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో 2824 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, గర్భిణీలు12,482 మంది, బాలింతలు12,333, చిన్నపిల్లలు 0-6 వయసు కలిగిన వారు సుమారు 80 వేలమంది ఉన్నారు. వారందరినీ కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా Nawab Nisar Ahmad S/o Nawab Shamshalem గుంతకల్ నివాసి ఋణ సౌకర్య నిమిత్తమై IDBI Branch, గుంతకల్ శాఖ వారిని సంప్రదించి క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా స్థలంనకు సంబంధించిన విక్రయ పత్రములలో ఒకటి అయిన (original) ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజు నెం:1358/1991 తేది:10/10/1991 గా శ్రీమతి జయమ్మ W/o B. జయరాములు గారి పేరిట S.R.O గుంతకల్ రిజిస్టర్ కాబడిన దస్తావేజును 07/11/2023 వ తేదిన గోపాల్ జిరాక్స్ సెంటర్, ఆంధ్ర బ్యాంక్ వీధి, గుంతకల్ నందు పోగొట్టుకున్నాదనియు, వారికి సంబంధించి తగు ఫిర్యాదు 1టౌన్ పోలీస్ గుంతకల్‌లో చేసి తగు ఎండార్సుమెంటు పొంది యున్నారు. కావున సదరు దస్తావేజు ఎవరికి అయినా దొరికినగాని లేదా ఎవరికి అయినా ఏమైనా తాకట్టు వ్యవహారం జరిగి యున్నచో గాని ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తగిన సాక్షాధారాలతో సంబంధిత మేనేజరు, IDBI Branch, Guntakal వారికి గాను క్రింద కనబరచిన న్యాయవాదికి గాని ఈ ప్రకటన వెలువడిన 10 రోజుల లోపల తెలుపగలరు. సదరు గడువు తేది లోబడి ఎటువంటి ఫిర్యాదులు లేని యెడల సదరు దస్తావేజుకు సదరు పత్రం ఆధారంగా సంబంధించిన బ్యాంకు వారు ఋణ సౌలభ్యం కొరకు దస్తావేజును పరిశీలించెదరని తెలియజేయడమైనది.

**SCHEDULE PROPERTY**

**I.House:**No.:D.No.20/212-4,A, Hanumesh Nagar, Guntakal.
**II Boundaries:**
East:Suvernamma Site, West:Road,
North:B.Sreenivasulu Site, South:Road
**III.Measurments:Site**
East to West :15 Yards or 13.716 Mts
North to South: 11 1/2 Yards or 10.465 Mts
Total Extent :172.5 Sq.Yards.
**IV.Location:**The Schedule Property Site Extent Area 172.5 Yards in, Ward No.20 at Vijayanagar Colony Residential area in Guntakal town Within SRO of Guntakal and R.D.of Ananthapuramu.

**(By order of the court)**
మాదినేని రవిశంకర్, అడ్వకేట్,
గుంతకల్లు, సెల్:9247832306

# 'ఆడుదాం ఆంధ్ర' కు విశేష స్పందన

**- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి.**



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** క్రీడాకారులును ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఆడుదాం-ఆంధ్ర' కు యువత నుండి విశేష స్పందన లభిస్తోందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గత కొద్దిరోజుల క్రితం రాష్ట్ర స్థాయి మిస్టర్ ఆంధ్రా బాడీబిల్డింగ్ పోటీలలో అనంతపురం నగరానికి చెందిన శివతేజ తృతీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బాడీబిల్డర్ శివతేజ ను అభినందించారు. భవిష్యత్ లో మరింత ఉత్తమ ప్రదర్శన కనబరుస్తూ రాష్ట్రానికి మంచి పేరును తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా క్రీడల్లో యువత రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఆడుదాం-ఆంధ్ర' కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫయాజ్, నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఐ యుగంధర్ కు ఉత్తమ సేవా అవార్డు




**రాయదుర్గం టౌన్ న్యూస్ :**రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గురువారం జిల్లా ఎస్పీ అనుభూరాజన్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నాడు. రాయదుర్గం రూరల్ సర్కిల్ లోని పలు మండలాల్లో మట్కా పేకాట జూదాలపై ప్రత్యేక నిఘా ఉంచి అధిక మొత్తంలో వాహనాలు నగదు పట్టుబడంలో కీలక పాత్ర పోషించిన సీఐను ఎస్పీ అభినందించారు . వీటితోపాటు నాలుగు మండలాల్లో అత్యంత సమస్య ఆత్మక గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలకు భంగం కలగకుండా నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నందుకు ఎస్పి నుంచి అవార్డు అందుకున్నారు దీంతో రాయదుర్గం రూరల్ సర్కిల్ ఎస్సైలు పోలీసులు మిత్రులు పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు.

### ఉత్తమ మహిళా పోలీసులను సత్కరించిన జిల్లా ఎస్పీ





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** సచివాలయాల్లో ఉత్తమ సేవ అందించిన కుందుర్పి-1 సచివాలయం (సౌభాగ్య), నిజవల్లి సచివాలయం (స్వప్న) మహిళా పోలీసులను జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా ఎస్పి అంబురాజన్ ప్రశంసపత్రాలు అందిస్తూ ఘనంగా సత్కరించారు. ఉత్తమ మహిళా పోలీసులుగా ఎంపిక కావటం పట్ల మండలంలోని వివిధ సచివాలయంలో పనిచేస్తున్న మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.





# నిశ్శబ్దంగా... భూ దోపిడి!!

మొదటి పేజీ తరువాయి

విక్రయాలు నిర్వహించి రిజిస్ట్రేషన్ ల ద్వారా కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకోవడం. ఇదేమి అన్యాయమని ప్రశ్నించిన స్థానికులపై ముఖ్య ప్రజా ప్రతినిధి పేరు చెప్పి బెదిరింపులకు గురిచేస్తుండడంతో కిమ్మణని పరిస్థితి ముదిగుబ్బ మండలం మలక వేముల క్రాస్ వద్ద చోటు చేసుకుంటోంది.

**ఎదురు తిరిగిన వారిపై బెదిరింపులు...**

ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కోసం ఉంచిన ఎకరా భూమి కూడా కబ్జా చేస్తుండడంతో అది చూడలేక కొందరు స్థానికులు ప్రశ్నించిన పరిస్థితి ఉంది. అలా ప్రశ్నించిన వారిపై స్థానిక అధికార పార్టీ నేతలు కీలక ప్రజా ప్రతినిధి పేరు చెప్పి బెదిరింపులకు గురిచేస్తునడంతో ఏమి చేయలేక మిన్నకుండి పోయే పరిస్థితి అక్కడ నెలకొంది.

### భూ దందాకు ఎలా తెరలేపుతున్నారంటే..

ముదిగుబ్బ మండలం మలక వేముల క్రాస్ వద్ద ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. ఈ ఆసుపత్రి పక్కనే 354-4, 354-5, 354 -6, 354 -7 సర్వే నంబర్లో దాదాపు 18 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా గతంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు గృహాల కింద మూడు ఎకరాల దాకా స్థలాలు కేటాయించారు. ఇందులో ఇండ్ల నిర్మాణం పూర్తి జరగడంతో కాల్ మీ గా ఏర్పడింది. మిగిలిన 15 ఎకరాలలో 11 నుంచి 12 ఎకరాల వరకు ఇప్పటికే అక్కడ స్థానికంగా ఉండే కొందరు వ్యక్తులు కొన్ని నేల క్రితమే కబ్జా చేసి తమ భూముల్లోకి కలిపేసుకున్నారు. ప్రభుత్వ భూమంతా అన్యాక్రాంతం కాగా మిగిలిన ఒక్క ఎకరా ప్రభుత్వ ఆసుపత్రికి ఆనుకొని ఉంది. వీటి పక్కనే రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తున్నాడరు, ఆ ఎకరాకు భారీగా విలువ పెరిగింది. ఈ ఎకరం రూ.రెండు కోట్లకు పైగా విలువ చేస్తుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఎకరం పైన కూడా ఏడాది క్రితం అధికార పార్టీ నేతల కన్ను పడడంతో వారి భూ కబ్జాపై పత్రికల్లో ప్రత్యేక కథనాలు రావడంతో తాత్కాలికంగా విరమించుకున్నారు. ఈసారి లేని రోడ్డును చూపిస్తూ వైసీపీకి చెందిన కొందరు నేతలు సిండికెట్ గా మారి ఉన్న భూమిని కాజేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఆ భూమిని అంతా చదును చేసి ఆ భూమికి మధ్యలో 60 అడుగుల రోడ్డు వేసి తమ సొంత భూముల్లో ఈ దారిని కలుపుకున్నారు. వీరి సొంత భూములకు పక్కనే కావలసినంత రహదారి ఉన్నా మరో దారి ఏర్పాటు చేసుకోవడం వెనుక ఆ భూమిని కబ్జా చేయడానికే నన్న విమర్శలు ఆ ప్రాంత వాసులు నుంచి వ్యక్తమవుతున్నాయి. వీటివల్ల ప్రస్తుతానికి రహదారితోపాటు మిగిలిన భూమి తమ సొంత భూమికి చెందిన సర్వే నంబర్లోకి కలిపేసుకుని ప్లాట్ వేసే అమ్మ కాలు నిర్వహించి పెద్ద ఎత్తున దండుకోవడానికి పన్నాగం పడినట్లు విశ్వసినీయ సమాచారం.

### ఆ భూమి విలువ రూ. 2కోట్లకు పైనే..

మలక వేముల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న ప్రభుత్వ భూమి అధికార పార్టీ నేతలు కబ్జా చేయడంతో రూ.2 కోట్లు ప్రభుత్వ భూమి అప్పనంగా కబ్జాకోరుల చేతుల్లోకి వెళ్లిపోయింది. ముదిగుబ్బ మండలంలో ఇప్పటికే ప్రభుత్వ భూములు కబ్జా చేయగా కస్తూర్బా స్కూలు పక్కనే ఆట స్థలానికి కేటాయించిన భూమిలో కూడా యదేచ్ఛగా ఆక్రమించి పునాదులు కూడా నిర్మించారు. ఇలాగే ప్రభుత్వ భూములు అన్ని అక్రమార్కుల చేతిలోకి వెళితే భవిష్యత్తు భావితరాలకు ఇబ్బందులు కలగక మానదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరికట్టాల్సిన ప్రజాప్రతినిధులు అధికారులు మేము ఎవరికీ చెప్పుకోవాలంటూ ఆయా గ్రామాల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### చేతులెత్తేసిన అధికారులు..

ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధికారులే చేతులెత్తేయడంతో అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. అధికారులను శాసించే స్థాయిలోకి వెళ్లడంతో ఎక్కడ అడ్డుపడితే తమ ఉద్యోగాలకే ఎక్కడ ఎసరు పెడతారో నన్న భయంతో ఏమి చేయలేని పరిస్థితిలో ఉండిపోయే పరిస్థితి అక్కడ నెలకొంది. దీన్నే అదురుగా భావించిన కొందరు అధికారులు అధికార పార్టీ నేతలతో కుమ్మక్కై తమ స్వలాభం కూడా చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు అధికార పక్షం ఏకం కావడంతో వారి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. నీతి నిజాయితీగా వ్యవహరిస్తూ. ప్రజల పక్షాన నిలుస్తున్న జిల్లా కలెక్టర్ భూ కబ్జాలను అరికట్టి ప్రభుత్వం భూములు కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

# కూ "డేర్" లో.. అవినీతి కేకలు!!

మొదటి పేజీ తరువాయి

అయితే ఆయన తదనంతరం మళ్లీ వాటికి జీవం పోసారని తెలిసింది. ఇలా ఇంత జరుగుతున్న సాయంకాలం పొద్దుకాగానే అక్కడి తహసీల్దార్ కార్యాలయంలో బహిరంగంగా వ్యాపారం పెడుతున్నా( అక్కడ చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఉంటే చూసుకోవచ్చు) అటువైపు కన్నెత్తి చూసే దర్యాప్తు సంస్థలు, ప్రతిపక్ష నేతలు కరువయ్యారని పలువురు స్థానికులు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

మచ్చుకి కొన్ని వివరాలను పరిశీలిస్తే..

### కూ"డేరు"గా..భో" మాయలు"

ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల తహశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న రెవెన్యూ అవినీతి అంతా ఇంతా కాదు. కళ్ళ ముందే ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నా అందులో మాకేంటి అన్నట్లుగా వ్యవహరించే అధికారులు కారణంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అసైన్మెంట్ కమిటీలో కూడా నిజమైన సాగులో ఉన్న అర్హులకు కాకుండా ఎక్కడికక్కడ విలువైన ప్రభుత్వ భూములు సాగులో లేకున్నా కలవారికే కానుకలుగా అసైన్మెంట్ కమిటీని మార్చేస్తూ అక్రమ సంపాదన కోసం కొందరు రెవెన్యూ అధికారులు దీపావళి లాంటి పండగ సమయాల్లో కూడా వారి కోసమే విధులు అన్నట్లుగా నిజ సాగులో ఉన్న రైతులకు అన్యాయం చేసేయడమే లక్ష్యంగా జిల్లా అధికారులకు తప్పుడు నివేదికలు పంపించేందుకు ఇక్కడి తహసిల్దార్ కార్యాలయంలోని ఓ అధికారి విశ్వ మాయలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం.. మేజర్ న్యూస్ కు అందిన పక్కా ఆధారాలు, నిశిత పరిశీలనలోనూ పలు విషయాలు ఇలా వెలుగులోకి వచ్చాయి.

### సాగులో లేకున్నా ఓ ఎంపీటీసీకి 2.57 ఎకరాలు

కూడేరు మండలం, రెవెన్యూ విలేజ్ ఇప్పేరు సర్వే నెంబర్ 796-4 జె. రజిని వైఫ్ ఆఫ్ డి. రమేష్. అదే అదే మన ఎంపీటీసీకి పై సర్వే నెంబర్ లో ఎలాంటి సాగులో లేకున్నా 2.57 ఎకరాలు అసైన్మెంట్ కింద ఇవ్వడానికి ఫైల్స్ సిద్ధం చేశారు.సాగుకు పనికిరాని రాళ్లగుట్టను పంపకాలకు సిద్ధం అదే కూడేరు మండలం, అదే రెవెన్యూ గ్రామపంచాయతీ ఇప్పేరు సర్వే నంబర్ 360, 362 లో సుమారు పది ఎకరాలకు పైగా రాళ్లగుట్ట ఉంది. ఈ రాలగుట్టను సాగు చేస్తున్నట్లుగా భారీగా డబ్బులు చేతులు మార్చుకొని కొందరికి అసైన్మెంట్ కమిటీ ద్వారా పంపకాలు చేసేందుకు ఫైల్స్ సిద్ధం చేసినట్లు తెలిసింది. మేజర్ న్యూస్ కు అందిన సమాచారం మేరకు.. సర్వే నెంబర్ 362-4 లో 2.40 ఎకరాలు సంజమ్మ వైఫ్ ఆఫ్ సుబ్రహ్మణ్యం, సర్వే నెంబర్ 362-5 లో వన్నూరమ్మ వైఫ్ ఆఫ్ ఆంజనేయులు 2.47ఎకరాలు. సర్వే నంబర్ 3604 లో 2.03 ఎకరాలు కురుబ లక్ష్మీ వైఫ్ ఆఫ్ మనోహర్. 360౨2 లో 2.56 ఎకరాలు ఉషా వైఫ్ ఆఫ్ విజయకుమార్ కు అసైన్మెంట్ కమిటీ ద్వారా ఇవ్వడానికి ఫైల్స్ సిద్ధం చేశారని తెలిసింది. అది కూడా రాళ్లగుట్టను ఎందుకు సాగుకు పనికిరాని దానిని.

### నిరుపేద దళిత కుటుంబానికి 3 ఎకరాలకు గాను 30 సెంట్లు ఫైల్?

అదే ఇప్పేరు రెవెన్యూ గ్రామపంచాయతీలో నిజంగానే డి లక్ష్మీదేవి వైఫ్ ఆఫ్ ఆంజనేయులు నిరుపేద దళిత కుటుంబం. వీరు సాగులో కొనేళ్లుగా మూడు ఎకరాలలో ఉన్నారు. సర్వేనెంబర్ 312-4 లెటర్లో, అయితే మన రెవెన్యూ అధికారులు కేవలం ఆ నిరుపేద దళిత కుటుంబం ఏమీ ఆ రెవెన్యూ అధికారులకు ఇవ్వలేని కారణంగానే మూడు ఎకరాలకు గాను కేవలం 30 సెంట్లు అసైన్మెంట్ కమిటీ ద్వారా ఇవ్వడానికి ఫైల్స్ సిద్ధం చేశారని తెలిసింది. ఓ దళిత మహిళ సాగులో ఉన్న లేనట్టుగా ఇతర గ్రామస్తులు సాగులో లేకున్నా ఉన్నట్లుగా అదే కూడేరు మండలం, అదే ఇప్పేరు గ్రామ రెవెన్యూ పొలం సర్వే నెంబర్ 784-5లో భర్త చనిపోయిన నిరుపేద దళిత మహిళ సాగులో ఉండగా, ఆమె లేని సమయంలో ఆ భూమి సర్వే చేసినట్లుగా ఆ భూమిలో ఆ గ్రామానికి కాకుండా ఇతర గ్రామాలకు చెందిన బండి నాగవేణి వైఫ్ ఆఫ్ ఆంజనేయులు 1.46 ఎకరాలు భూమి సాగు చేసుకుంటున్నట్లుగా అసైన్మెంట్ కమిటీ ద్వారా భూమి పంపకాలకు ఫైల్స్ సిద్ధం చేశారని తెలిసింది. అదేవిధంగా మంజుల వైఫ్ ఆఫ్ మాలరాయుడు 1.47 సాగులో ఉన్నట్లుగా వారు కూడా ఆ గ్రామం వారు కాదని తెలిసింది.

### సర్వేనెంబర్ మార్చేసి సాగులో ఉన్న వారిని లేనట్లుగా..

సర్వేనెంబర్ 759 (9) లెటర్ ను 748గా క్రియేట్ చేసి ఆ అధికారి విశ్వ తనకు కావాల్సిన వారికి. అది కూడా సాగులో ఉన్న ఆ ఒంటరి మహిళకు అన్యాయం చేసేలా 2008లో పట్టా ఇచ్చారు. పట్టా పాస్ బుక్ కూడా ఒరిజినల్ గా ఉంది ఐదో విడతలో. అలాంటి ఒంటరి మహిళలకు అన్యాయం చేసి ఉన్న సర్వే నంబరు లేనట్లుగా కొత్తది సర్వేనెంబర్ 748 నీ క్రియేట్ చేసి కొత్తవారికి తన అనుచర గణానికి పంపకాలు చేసేందుకు సర్వం సిద్ధం చేశారని తెలిసింది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే మొదట తయారైన అసైన్మెంట్ కమిటీ లిస్ట్ కు రెండోసారి అసైన్మెంట్ కమిటీ లిస్ట్ ను ఒకసారి క్షుణ్ణంగా ఉన్నత అధికారులు పరిశీలిస్తే... అక్కడ మండల అధికారికి అన్నింటిని ఊకొట్టే ఉద్యోగం ఇచ్చి ఆ రెవెన్యూ కార్యాలయంలో కూ "డేరు గానే భూమి సాగులో ఉన్న వారిని లేనట్లుగా లేని వారిని ఉన్నట్లుగా భూ మాయలు చేస్తున్నాడు తహసిల్దార్ కన్నా కింది స్థాయి అధికారి. ఇలా ఒక రెవెన్యూ విభాగమే కాకుండా విద్యా విభాగంలోనూ ఓ మండల విద్యాధికారి ఒకే చోట దీర్ఘకాలికంగా తిష్ట వేసి విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటున్న పలు ప్రైవేట్ పాఠశాలను ప్రోత్సహిస్తున్నాడన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మండలంలో మరీ ముఖ్యంగా నాడు నేడు పనుల్లో చాలా అవకతవకలు జరిగాయని తెలిసింది. ఇప్పటికైనా ఉన్నతంగా ఉన్నత అధికారులు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అసైన్మెంట్ కమిటీ ద్వారా నిజమైన అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని, నాడు నేడు పనులలో జరిగిన అవినీతిని బయట పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# ఖురాన్ పఠనం దైవత్వానికి నిదర్శనం

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని ఎస్ జే ఆర్ ఫంక్షన్ హాల్లో మదరసా యే దారుల్ తోహీద్ నేతృత్వంలో మౌలానా ఖలీల్ రెహమాన్ సజ్జాద్ నౌమాని ముఖ్య అతిథిగా పాల్గొని ఖురాన్ పఠనం తో దైవత్వం లభిస్తుందని వివరించారు. కేవలం దానిని పఠించడం మాత్రమే కాదు దానిని అనుసరించాలని సూచించారు. ముస్లింలకు ఆరాధ్య దైవ గ్రంథమైన ఖురాన్ అత్యంత ప్రభావంతమైనదని తెలిపారు. ఇందులో ఉన్న ప్రతి అంశం మానవ జీవితానికి ముడిపడి ఉందని సూచించారు. వందల ఏళ్ల క్రితమే మానవ జీవితం అనుసరించాల్సిన అంశాల గురించి అత్యంత కీలకంగా లిఖించబడిందని తెలిపారు. ముస్లింలు తమ ఔన్నత్యాన్ని పెంచుకునేందుకు దానిని అనుసరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఖురాన్ ఎంతో పవిత్రమైనదని దానిని ఆచరణలో పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్, కార్పొరేటర్లు ఇస్సాక్, సైఫుల్ల బేగ్, వైఎస్సార్సీపీ నేతలు షేక్షావలి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్నతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి..

### – ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

**రొళ్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సీఎం జగనన్న తోనే సాధ్యమని కన్వీనర్ నరసింహ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రత్నగిరి గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ చినరంగప్ప, సచివాలయం కన్వీనర్ కృష్ణప్ప ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కావాలంటే మరో మారు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ జెండాను మరియు సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి ప్రదర్శించారు నాలుగున్నర ఏళ్ల పాలనలో రూ. 12.26 కోట్ల రూపాయలను వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా వారి యొక్క ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా వైఎస్ఆర్ పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ గత చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం పని తీరు ఇప్పటి ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది అని ప్రజలను అడిగి తెలుసుకుని వారి అభిప్రాయం మేరకు వివరాలను సేకరించడం జరుగుతుందని నవరత్నాలు లబ్ధిదారులందరికీ అందుతు న్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ 2024లో కూడా మరల ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..



## పుట్టపర్తి దిశ డిఎస్పి గుండెపోటుతో మృతి..

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో దిశ డిఎస్పీగా పని చేస్తున్న కుడిపూడి వెంకట నాగ ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందాడు. గురు వారం ఉదయం పట్టణంలోని ఓ ప్రైవేటు అపార్ట్మెంట్ లో అద్దెకు ఉంటున్న డి.ఎస్.పి వెంకట నాగ ప్రసాద్ కు గుండెపోటు రావడంతో అక్కడే మృతి చెందాడు. రాజమండ్రి కి చెందిన డిఎస్పి వెంకట నాగ ప్రసాద్ ఈ ఏడాది మార్చిలో పుట్టపర్తి దిశ డిఎస్పీగా నియమితులయ్యారు. పుట్టపర్తి లోని అపార్ట్మెంట్ నందు ఓ ప్లాట్ ను అద్దెకు తీసుకొని ఆయన నివసిస్తున్నారు. గురువారం ఉదయం డిఎస్పి నాగప్రసాద్ గదిలో గుండెపోటుతో మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తో పాటు అడిషనల్ ఎస్పీ విష్ణు, పుట్టపర్తి డిఎస్పి వాసు దేవన్ తదితరులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. డీఎస్పీ వెంకట నాగ ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందిన విషయాన్ని రాజమండ్రిలో ఉన్న కుటుంబ సభ్యులకు తెలియజేశారు. మృతుడు డిఎస్పి కి భార్యతో పాటు కుమారుడు, కుమార్తె ఉన్నట్టు పుట్టపర్తి డిఎస్పీ వాసదేవన్ పేర్కొన్నారు. బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్న కుమారుడు మధ్యాహ్నం కు చేరుకొని వెంకట నాగ ప్రసాద్ మృతదేహాన్ని రాజమండ్రి కి తీసుకువెళ్లారు. విధి నిర్వహణలో సౌమ్యుడుగా పేరుగాంచిన డి.ఎస్.పి వెంకట నాగ ప్రసాద్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటు ఎస్పీ మాధవరెడ్డి పేర్కొంటూ మృతదేహం వద్ద నివాళులర్పించారు.



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం అభ్యర్థిగా కేశవరెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం అభ్యర్థిగా తాడిపత్రి పట్టణానికి చెందిన గంగులకుంట కేశవరెడ్డి ఎంపికయ్యారు.గంగులకుంట కేశవరెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇంతటి బాధ్యత అప్పజెప్పిన ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి కి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపే తానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పెనుగంటి చైతన్య కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్రారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.



# విధుల్లో మంచి పనితీరు కనపరిచిన పోలీసులకు పురస్కారాలు

### – జిల్లా ఎస్పీ చేతుల మీదుగా 49 మందికి ప్రశంసా పత్రాలు అందజేత..

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** ప్రజల మాన,ధన, ప్రాణాలను రక్షించడంలో గత నెల ఉత్తమ సేవలు అందించిన జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందిని మరియు గ్రామ మహిళా పోలీసులను ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందిస్తూ ఈరోజు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజలు పోగొట్టుకున్న సొత్తును రికవరీ చేసి దొంగలను అరెస్టు చేయడంతో పాటు జవాబుదారీగా సదరు సొమ్మును బాధిత ప్రజలకు అందజేయడం... సిసిటిఎన్ఎస్ లో ప్రాపర్ గా వివరాలు అప్ డేట్ చేయడం...వివిధ సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నం చేసిన వారిని కాపాడటం... చోరీకు గురైన డ్రిప్ వైర్లు రికవరీ చేసి బాధిత రైతులకు ముట్టజెప్పడం... ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తులో సహకరించడం... సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ఆధారాలు లేని గుర్తు తెలియని మృతదేహాల కేసులు ఛేదించడం... లోక్ అదాలత్ లో చాలా కేసులకు పరిష్కారం చూపడంలో కృషి చేయడం... ప్రాపర్ గా వివిధ అంశాలపై సమాచారం సేకరించడం... సమస్యాత్మక , ఫ్యాక్షన్ గ్రామాలలో తరుచూ పర్యటించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం... స్పందన పిటీషన్ల పరిష్కారంలో పిటీషనర్లకు సంబంధిత పోలీసులకు వారధిగా వ్యవహరించి అప్పగించిన విధులను సక్రమంగా చేయడం... ఇలా వివిధ రకాల విధులలో ఉత్తమ సేవలు అందించిన 49 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.




# గ్రామ సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**తలుపుల, మేజర్ న్యూస్ :** మండలం లోని పులిగిండ్లపల్లి నందు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం భవనాన్ని, డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లను గురువారం కదిరి శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రణాళిక ప్రకారం ప్రజలకు చేర వేసేందుకు వచ్చిన ఆలోచనే గ్రామా, వార్డు సచివాలయ వ్యవస్థ అన్నారు. ఈ సచివాలయాల పరిధిలోనే రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైతు భరోసా కేంద్రాలను, డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఈ వ్యవస్థల ద్వారా దాదాపు నాలుగు లక్షల మందికి పైగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా ఎటువంటి వివక్షత లేకుండా అర్హత కలిగిన చిట్ట చివరి లబ్ధిదా రునికి లబ్ధి చేకూర్చేందుకు ఈ వ్యవస్థ పనిచేస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి కార్యక్రమం కూడా ఈ వ్యవస్థల ద్వారానే ముందుకు తీసుకెళ్ల డం, అర్హత కలిగిన ఏ ఒక్క లబ్ధిదారుడు కూడా నష్టపోకూడ దన్న ఉద్దేశం, ఆంధ్రప్ర దేశ్లో ప్రధానంగా వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యతను కల్పిస్తూ రైతుల కు అవసరమైన ప్రతి ఒక్క కార్యక్రమం కూడా రైతు భరోసా కేంద్రాలలోనే అందు బాటులో ఉం చడం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమికంగా వైద్య సదుపాయాలు కల్పించాలన్న దేశంతో సచివాలయ పరిధిలోని ఒక డాక్టర్ ను అందుబాటులో ఉంచ డం ఇవాళ మనం చూస్తున్నామ న్నారు. అనునిత్యం ప్రజల కోసం తపిస్తూ ప్రజలకు ఏమి మంచి చేయాలో అన్వేషిస్తూ వారికి ఏమి మంచిదో అదే కార్యక్రమాన్ని ప్రవేశ పెడుతూ జగనన్న ముందుకు సాగుతు న్నారన్నారు. ఎక్కడ కూడా వివక్షత అన్న పదానికి తావు లేకుం డా కేవలం అర్హత ప్రామాణికంగా మన ప్రభుత్వం పని చేస్తున్న దన్నారు. గత ప్రభుత్వాలకు మన ప్రభుత్వానికి వ్యత్యా సాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబం ధిత అధికారులు, వైఎస్ ఆర్ సీపీ నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## యువతకు మంచి అవకాశం.. ఆడుదాం ఆంధ్ర : ఎమ్మెల్యే

గార్లదిన్నె మేజర్ న్యూస్ : 'ఆడుదాం ఆంధ్ర' లాంటి కార్యక్రమాన్ని దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేపట్టలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహించేందుకు అద్భుతమైన కార్యక్రమం తీసుకొచ్చారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. అనంతపురంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ' ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ పోస్టర్లను ఆమె విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడుదాం ఆంధ్ర పోటీల ద్వారా క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ బయటపడుతుందన్నారు. మంచి క్రీడాకారులకు మంచి ప్లాట్‌ఫామ్‌ను సీఎం జగనన్న ఏర్పాటు చేశారన్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభ బయటకు వస్తుందని దీంతో క్రీడాకారులను గుర్తించడమే కాకుండా వారికి కావాల్సిన ఖర్చులను కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. సరైన అవకాశాలు లేక క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభ మరుగున పడిపోతోందని ఆడుదాం ఆంధ్ర వల్ల మట్టిలో మాణిక్యాలను వెతికి తీయవచ్చన్నారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తున్నట్లు డి.ఎస్.డి.ఓ నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి, కబడి కోచ్ అనిల్, పాల్గొన్నారు



## రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### – మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్

తాడిపత్రి మేజర్ న్యూస్:

తాడిపత్రి పట్టణం లోని టైలర్స్ కాలనీలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు రోడ్డు ని పాల్గొనడంతో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు గురువారం అక్కడికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. అక్కడికి చేరుకున్న మున్సిపల్ కౌన్సిలర్లు రోడ్డు పగలగొట్టిన ప్రాంతాన్ని పరిశీలించారు.వెంటనే కౌన్సిలర్లు, వైస్ చైర్మన్ చరవాణి ద్వారా ఎటువంటి అనుమతులతో రోడ్డు ను ధ్వంసం చేశారో తెలపాలన్నారు. ఈ విషయంపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి రోడ్డు ధ్వంసం చేయడానికి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆ సమస్య తన దృష్టికి రాలేదని చరవాణి ద్వారా సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై కౌన్సిలర్లు ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్డు ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గతంలో ఎల్లనూరు రోడ్లో ఓపెన్ డ్రైనేజీ మరమ్మత్తులు చేపట్టడంతో పట్టణంలో ఇలాంటి సమస్యలు చాలా చోట్ల తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను కట్టు బానిసలుగా చూస్తున్న సీఎం

**-అంగన్వాడీల న్యాయపోరాటానికి టిడిపి సంపూర్ణ మద్దతు**
**- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలో గోరంట్ల, సోమందేపల్లి, పరిగి మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి సవితమ్మ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంగన్వాడి కార్యకర్తల గౌరవ వేతనం రూ.4200ల నుంచి రూ.10,500 పెంచారు, హెల్పర్ల జీవితాన్ని 6 వేలకు పెంచారు, రాష్ట్రంలో 18,000అంగన్వాడి కేంద్రాలను కొత్తగా నిర్మించారని, జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగున్నర సంవత్సరాల్లో సిబ్బంది జీతాన్ని కేవలం రూ.1000లు పెంచి గొప్పగా చెప్పుకుంటున్నాడన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి రాక ముందు తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమస్యలు, వేతనాలను ఇంతవరకు పరిష్కరించలేదని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ వేతనం నెలకు రూ.26,000లు చెల్లించాలని, గ్రాట్యూటితో పాటు వారి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, సిపిఐ నాయకులు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భార్య గొంతు కోసిన భర్త



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భార్యను హతమార్చలన్న ఉద్దేశంతో భర్త భార్య గొంతు కోసిన ఘటన మండల పరిధిలోని కొలింపల్లిలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు కొలింపల్లికి చెందిన ఆంజినేయులకు నల్లమాడ మండలం కురుమాల గ్రామానికి చెందిన అనితను ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేసుకోవడం జరిగింది. అయితే వివాహం జరిగిన నాటి నుండి వీరి కాపురం సజావుగా సాగకపోగా వివాదాల కారణంగా గత కొంత కాలంగా విడిగా ఉన్నారు. అయితే అనిత తండ్రి అయిన శ్రీనివాసులు పెద్ద మనుషుల ద్వారా సర్దిచెప్పి ఆమెను తన అత్తగారిల్లైన కొలింపల్లిలో గత నెల రోజుల క్రితం వదిలి వెల్లడం జరిగింది. గురువారం తన భార్యను తన పుట్టింటికి వెళ్దామని చెప్పి ద్విచక్రవాహనంలో వెళుతూ గోపిదేవరపల్లి వద్ద ఉన్న అడవిలో భార్యను గొంతు కోసి హత్య చేయడానికి ప్రయత్నించడంతో ఆమెను కేకలు వేయగా అక్కడే వున్న పశు కాపరులు రావడంతో నిందితుడు భయపడి ఆమెను అక్కడే వదిలి పారిపోవడం జరిగిందని, గాయపడ్డ ఈమెను గోరంట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ హత్యాయత్నానికి గల కారణాలు పోలీసు విచారణలో నిగ్గు తెల్చాల్సి వుంది.

## జూడో పోటీలకు చిగిచెర్ల విద్యార్థులు ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల తిరుపతిలో జరిగిన సబ్ జూనియర్ జూడో పోటీలలో ధర్మవరం మండలం పరిధిలోని చిగిచర్ల హైస్కూల్లోని నలుగురు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక రావడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మైనస్ 35 వైట్ కేటగిరీలో విక్రాంత్, మైనస్ 32 వైట్ కేటగిరీలో యశ్విత, మైనస్ 40 వైట్ కేటగిరిలో లాస్య రెడ్డి,మైనస్ 52 వైట్ కేటగిరీలో యశస్విని లు బంగారు పతకమును సాధించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 15 నుంచి కేరళలోని ఎర్నాకులంలో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు వీరు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు ఆ విద్యార్థులకు తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న కౌన్సిలర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని రామ్ నగర్ లోని చేనేత కార్మికుడు చింత రమణదాస్ కుమారుడు ధర్మతేజ అనే అబ్బాయి ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి కరెంటు షాక్కుకు గురై తీవ్ర గాయాలతో ప్రస్తుతం బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారాన్ని తెలుసుకున్న 39వ వార్డు కౌన్సిలర్ కడప రంగస్వామి వారి సోదరుడు కడప ఈశ్వర్ రంగా వార్డులో ప్రతి ఇంటింటికి వెళ్లి బాబు చికిత్స కోసం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ రంగస్వామి తన వంతుగా పదివేల రూపాయలు విరాళాలుగా 60 వేల రూపాయలు వసూలు చేసి ఆ కుటుంబానికి అందజేశారు. వార్డు ప్రజలు రంగస్వామి చేసిన ఈ సేవా కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మానవతను చాటుకొని వార్డు ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## భూ హక్కు చట్టం రద్దు చేయాలి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ హక్కు చట్టం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27 ఆఫ్ 23ని వెంటనే రద్దు చేయాలని ధర్మవరం న్యాయవాదుల సంఘం అధ్యక్షులు సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణములో రెండవ రోజు గురువారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ దీక్షలకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు, బిసి న్యాయవాదుల సంఘం, జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు– సాకే నరేష్, ఆర్ ఆర్ ఎస్ వి వి, ధర్మవరం డివిజన్ అధ్యక్షులు బాబావలి, రైతు సంఘం నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొని మద్దతు పలికారు. రెండవ రోజు దీక్షలో న్యాయవాదులు కిషోర్ కుమార్, రామాంజనేయులు, మహేష్, బిల్లే రవీంద్ర, అశోక్ కుమార్ టి. బాబులు ఉన్నారని వారు తెలిపారు.

## అంగన్వాడి కార్యకర్తలు అరెస్ట్

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు గురువారం పెనుగొండ తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మెలో పాల్గొనడానికి వెళ్తుంటే స్థానిక పోలీసులు వారిని అడ్డుకొని స్టేషన్ కు తరలించారు. తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి వెళ్తుంటే పోలీసుల అరెస్టు చేయడం అన్యాయమని అంగన్వాడి కార్యకర్తలు అనిత, అరుణ, హసీనా, గాయత్రి, ఆదిలక్ష్మి, ఓబులమ్మ, వాపోయారు.



## వినూత్న రీతిలో అంగన్వాడి కార్యకర్తల నిరసన



**రామగిరి మేజర్ న్యూస్ :** మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు వారి సమస్యల పైన వినూత్న రీతిలో నిరసనలు తెలియజేశారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు లింగన్న ఆధ్వర్యంలో మోకాళ్లపై కూర్చుని తమ నిరసనను చేపట్టారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ భారత్ పార్టీ కన్వీనర్ రామాంజనేయులు ,నరేష్ మండల ఐసిడిఎస్ లీడర్లు రామేశ్వరి ,సరస్వతి, షాను ప్రసన్న తదితర అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని నిరసన తెలియజేశారు.

## ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టలో పరిటాల శ్రీరామ్



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తగాది కుంట గ్రామంలో గురువారం పురాతన ఎల్లమ్మ దేవాలయంలో ఎల్లమ్మ విగ్రహాన్ని నూతనంగా ప్రతిష్ట చేయడం జరిగింది .ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గపు ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దంపతులు హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అలాగే హెూమమును నిర్వహించారు . గత మూడు రోజుల నుంచి ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ పూజారి తెలిపారు.

## 17న రజక సాధికార జిల్లా సభ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బిసి పోరుబాటలో భాగంగా నిర్వహించనున్న రజక సాధికార జిల్లాసభను విజ యవంతం చేయాలని జిల్లా కన్వీనర్ నారాయ ణస్వామి, డైరెక్టర్ రామచంద్ర పిలుపునిచ్చారు. పటణం లోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిసి హక్కుల పోరాటం కోసం ఈ నెల 17న జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని తేదేపా కార్యాలయంలో రజక మహాసభను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి రజక విద్యావంతులు, ఉద్యోగస్తులు, ప్రజాప్రతినిధులు, రజక సోదరసోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. బిసి హక్కుల్లో భాగంగా రజకుల అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, తేదేపా అధికారంలోకి రావడానికి ఏ విధంగా కృషి చేయాలని ఈ సభలో వివరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేశ్, అవినాశ్, ఆదినారాయణ, రమేశ్, తిప్పన్న, రఘు, వెంకటేశ్, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** చట్టాలపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహనతో కలిగి ఉండాలని బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు సూచించారు. గురువారం మండలం పరిధిలోని సంజీవపురం గ్రామంలో ఉన్న కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం యాప్ ను ఏర్పాటు చేసిందని వాటిని ఆపద సమయంలో వినియోగించుకోవాలన్నారు.

# పత్ర కులస్తులకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని సీఎండీకి వినతి



కదిరి, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన దిగువ, మధ్యతరగతి కుటుం బాల వారికి 2019 ఫిబ్రవరి 15 నుంచి 100 యూనిట్లు ఉచిత విద్యుత్ సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నదని రాయలసీమ జిల్లాల్లో ని పత్ర కులస్తులకు అధికారులు ఈ సబ్సిడీ స్లాబ్ ను మంజూరు చేయకపో వడం వలన గత నాలుగు సంవత్స రాలుగా పత్ర కులస్తులు ఉచిత సబ్సిడీకి విద్యుత్ కోల్పోతున్నారని సిఎండి సంతోష్ రావుకు పత్ర కులస్తుల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల శ్రీనివాస నాయుడు వినతి పత్రం సమర్పిం చారు. ఈ మేరకు విజయవాడలోని ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సీఎండీ కలిసి విన్నవించడం జరిగిందని ఆయన పేర్కొ న్నారు. రాయలసీమ జిల్లాల్లోని పత్ర కులస్తులకు ఎలక్ట్రికల్ బిల్లు సబ్సిడీ విధానాలను గురించి సర్కులేషన్ పంపించడం జరిగిందని సిఎండి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమం లో పత్ర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రామాం జనేయులు కూనపురి రాజా కొండ నారాయ ణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరికలు

**-రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే ..టిడిపి ఇన్చార్జ్ కందికుంట**



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గం లోని తలుపుల, గాండ్లపెంట, నంబుల పూలకుంట మండలా లకు చెందిన వైసిపి నాయకులు పార్టీని వీడి కదిరి నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కంది కుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన బస్సులలో తాడేపల్లి లోని టిడిపి ప్రధాన కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన వారందరికీ టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడు కండువాలు వేసి ఆహ్వానిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి ఇన్చార్జి కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నియోజకవ ర్గంలో తెలుగుదేశం పార్టీ ఖాయమని తెలి పారు. వైసీపీ ప్రభు త్వాన్ని రాష్ట్రం నుంచి తరిమేయ డానికి ప్రజ లు సిద్ధమ య్యారని పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గంలో పార్టీ తెలుగు దేశం పార్టీ మరింత బలోపేత మైందని రానున్న రోజు ల్లో బాబు షూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని విస్తృ తంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని, ప్రజల కు మరింతగా చేరువ వుదామని..టీడీపీని గెలిపించి చంద్రబా బుకు కానుక ఇద్దామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో పలువురు టిడిపి నేతలు, పార్టీలకు చెందిన నాయ కులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆదాయం తెచ్చిన

# కండక్టర్లకు నగదు అవార్డులు



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి డిపో నందు నవంబరు 23 న అత్యుత్తమ ఆదాయం తెచ్చిన కండక్టర్లు తోట శ్రీధర్, ఎం.శ్రీనివాస రెడ్డి లకు రూ.500.00 చొప్పున నగదు అవా ర్డులను మంజూరు చేసినట్టుగా డిపోమే నేజరు బి.మైనోద్దీన్ తెలిపారు. హిందూ పురం రూట్లో పల్లె వెలుగు సర్వీసులు చేసిన శ్రీనివాసరెడ్డి కండక్టరు నెలలో 24 రోజులు డ్యూటి చేసి, 5356 కిలోమీటర్లు నడిపి, టార్గెట్ ఆదా యం రూ.2 లక్షల 12 వేలు కాగా, రూ.2 లక్షల 32 వేలు, టార్గెట్ పైన 109.28 శాతం తో ఆదాయం జమచేసిసారు. తోట శ్రీధర్ కం డక్టరు నెలలో 26 రోజులు డ్యూటి చేసి, అనంతపురము ఎక్స్-ప్రెస్ రూట్లో సరాసరి ఆదాయం కిలోమీటరు కు రూ..50.36 లు జమ చేసారు. కదిరి డిపోనందు వున్న 196 మంది కండక్టర్లలో శ్రీని వాసరెడ్డి, శ్రీధర్ లకు రివార్డులు రావడము అభినంద నీయమని డిపో మేనేజరు తెలిపారు. కదిరి డిపో కండక్టర్లు ప్రతి ఒక్కరూ కృషి చేసి, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించి అత్యధిక కలెక్షన్ తెచ్చి,ప్రతి ఒక్కరూ అవార్డులు,.రివార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఉత్తమ కండక్టర్ గా ఎంపికయిన వారి కృషికి అసిస్టెంట్ మేనేజర్లు హరిత, హరిమోహన్,రామక్రిష్ణ లు, ఎన్.ఎం.యు డిపో కార్యదర్శి బైరిశెట్టి, ఎన్.వి.రమణ, సలీంబేగ్,బయారెడ్డి,అభినందనలు తెలిపారు.

# పుత్తా ప్రతాప్ రెడ్డిని కలిసిన వడ్డెర సంఘ నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర జనాభా దామాషా ప్రకారం వడ్డెర్లకు నాలుగు ఎమ్మెల్యే స్థానాలు, రెండు ఎంపీ స్థానాలు కేటాయిం చాలని తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ ఆర్సిపి కార్యకర్తల సమ న్వయ కన్వీనర్ పుత్తా తాపరెడ్డిని వడ్డెర సం ఘం నాయకులు సంపంగి గోవర్ధన్ , నారాయణస్వామి జిల్లా పుల్లారావు వల్లపు ఆంజ నేయులు కలిసి విన్నవించారు. రాష్ట్రంలోని కదిరి, పుట్టపర్తి, కావాలి, మాచర్ల ఎమ్మెల్యే స్థానాలు, హిందూ పురం, నరసరావుపేట పార్లమెంట్ స్థానాలు వడ్డెర్లకు కేటాయిం చాలని, ఈ విషయాన్ని పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లాలని వారు విన్నవించినట్లు పేర్కొన్నారు.

# కేజీబీవీ పాఠశాల తనిఖీ



రొళ్ల, మేజర్ న్యూస్: రొళ్ల మండలంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ తనిఖీ చేశారు. ఇందులో 10వ తరగతి ఇంటర్మీ డియట్ విద్యార్థినిలకు పరీక్షలపై అవగాహన కల్పించారు. వెనుక బడిన విద్యార్థుల కోసం పంచ తంత్ర కార్యక్రమం ద్వారా సులభంగా ఏ విధంగా ఉత్తీర్ణులు కావచ్చో వారికి వివరిం చారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పా టు చేసి కార్యక్రమం అమలు గురించి వారితో చర్చించి,మార్కుల రిజిస్టర్లను పరిశీలిం చారు. అలాగే పాఠశాలలో అమలవుతున్న మెను కార్యక్రమాన్ని పరిశీలించారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ



రొళ్ల మేజర్ న్యూస్ : రొళ్ల మండలం టీడీ పల్లికి వెళ్ళు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా అటవి శాఖ వారి నిధులు ఎన్టీఎచ్ఎస్ కింద చేపట్టిన మొక్కల పెంపకాన్ని కడప ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు నాగరాజు, సిబ్బంది తనిఖీ చేశారు. తనిఖీలో పెంపకం, రక్షణకు తీసుకువలసిన చర్యలపై స్థానిక అధికా రులకు పలు సూచనలు చేశారు. ఈ పెంపకం 20 హెక్టర్ లలో చేపట్టారు. పెంపకం విస్తీర్ణం పెంచే అవకాశాలు ఉన్నా యన్నారు. మొక్కలకు సకాలంలో నీరు అందించి గొర్రెలు, మేకలు, పశువులనుండి రక్షణకు కంచె ఏర్పాటు చేయాల న్నారు. స్థానిక ఉద్యోగులు నిత్యం పర్యవేక్షణ చేయాలని అధికారులు సంజీవ రాయుడు, సిబ్బందికి సూచించారు.

# రిజర్వాయర్ ముంపు బాధితుల పరిహారం కోసం గ్రామసభ



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నల్లగొం డ ఇనుముల వారిపల్లి రిజ ర్వాయర్ ఏర్పాటు ప్రభుత్వం నిర్మిస్తుండడంతో ఆ రిజ ర్వాయర్ కింద భూములు కోల్పోతు న్న రైతులకు పరి హారం అందించేందుకు హెచ్ ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, డిప్యూటీ తాసిల్దార్ అరుణ, నల్లమాడ తహసిల్దార్ దేవేంద్ర నాయక్ ఆధ్వర్యంలో గురువారం పాత బత్తలపల్లి పంచా యతీలో రైతులతో గ్రామ సభ ఏర్పాటు చేసి చర్చిం చారు. భూములు కోల్పోతు న్న రైతులకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరిహారం అందించడం జరుగు తుందనిఅధికారులు తెలియ జేయడంతో రైతులు తమ విలువైన భూములు కోల్పోతు న్నామని తమకు జీవ నాధారమైన తోటలో బోరు బావులు కోల్పో వాల్సి వస్తుందన్నారు. ఎకరాకు 15 లక్షలు చెల్లించాలని అధికారు లను కోరడం జరిగింది. ఇదే విషయాన్ని ఉన్న తాధికారులకు ప్రభు త్వానికి తెలియజేసి రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపడుతమన్నారు. ఈ కార్యక్రమంలో సచివా లయ అధికారులు, ఎనుములవారిపల్లి, పాతబత్తలపల్లి, చెంద్రాయు నిపల్లి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యాయామ ఉపాధ్యాయుడు మృతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు బయపరెడ్డి (48) గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యుల సమాచారం వారు తెలిపిన వివరాల మేరకు గురువారం ఉదయం స్వగ్రామం రెడ్డిపల్లి గ్రామానికి వచ్చి వ్యవసాయ మామిడి తోటలను భార్యా భర్తలు ఇరువురు చూసు కొని ఇంటి వద్దకు రాగానే అకస్మా త్తుగా గుండె నొప్పి రావడంతో కుప్పకూ లిపోగా, వెంటనే అక్క డ నుంచి పుట్టపర్తికి సూపర్ ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందినట్లు తెలిపారు. బయపరెడ్డి మరణవార్త తెలుసుకున్న బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, మండల అధికారులు గ్రామానికి వెళ్లి భౌతిక ఆయన సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతి చిన్న వయసు లోనే మృతి చెందడం తో బయప రెడ్డిని చూడడానికి వచ్చిన ప్రతి ఒక్కరు అయ్యో పాపం దేవుడు ఎంత పని చేశాడని కన్నీరు కార్చడం జరిగింది. బయప రెడ్డికి భార్య కుమారులు ఉన్నారు.

# ఆశ కార్యకర్తలకు నోటీసులు జారీచేసిన ఎస్సై

అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరిం చాలని నేడు ( గురు వారం) అన్ని జిల్లా కలెక్టర్ కేంద్రాల వద్ద ఆశ వర్కర్లు ధర్నాలకు పిలుపునివ్వడంతో శాంతి భద్రత దృష్ట్యా గురువారం స్థానిక ఎస్సై బరామయ్య ఆశ వర్కర్లకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై బలరామయ్య మాట్లా డుతూ జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఆశ వర్కర్లు కు నోటీ సులు జారీ చేయడం జరిగిందన్నారు. అనంతరం పై అధికా రులకు నివేదికలు సమర్పించామని ఎస్సై బలరామయ్య తెలిపారు.

# మోకాళ్లపై అంగన్వాడీ కార్యకర్తల నిరసన



**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై కూర్చొని కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబు న్నిసా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎల్. నరసింహు లు మాట్లాడుతూ అంగ న్వాడి వాళ్లకు తెలం గాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని, మినీ సెంటర్లను తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలి, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు పెంచాలి, ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలి, హెల్పర్ల ప్రమోషన్లో నిబంధన రూపొందిం చాలి, రాజకీయ జోక్యం అరికట్టాలి, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు నాణ్య మైన సరుకులు ఇవ్వా లి, యాప్లను రద్దుచేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వ హించి ఇలా చేయాలని ఎన్నికల ముందు జగన్మో హన్ రెడ్డి ఇచ్చినటువంటి హామీ లను అమలు చేయాలని కోరుతూ ఈ సమ్మె కార్యక్రమంలో సిఐటియు కదిరి పట్టణ నాయకులు బాబ్ జాన్, ఫాజిల్, ముస్తాక్, నారాయణ , అంగన్వాడి కార్యక ర్తలు పాల్గొన్నారు.

# స్కూల్స్,కాలేజీల దగ్గర పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై కఠిన చర్యలు

**– జిల్లా ఎస్పీ అన్బురాజన్**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అన్బురాజన్, రాష్ట్ర ప్రజారోగ్య శాఖ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క మార్గనిర్దేశంలో అనంతపురము జిల్లా పోలీసులు బహిరంగ ప్రదేశంలో ధూమపానం చేసే వారిపై మరియు విద్యా సంస్థలకి 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. సిగరెట్లు , ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం ) ని ప్రభావవంతంగా అమలు చేయడానికై, జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం, రాష్ట్ర ప్రజా ఆరోగ్య శాఖ సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లాలోని పోలీసు అధికారులకి అనంతపురము లోని జిల్లా ఎస్పీ కార్యాలయం లో సమగ్ర శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పొగాకు వ్యతిరేకంగా పోరాడటంలో వారి నిబద్ధతకు నిదర్శనంగా పోలీసు అధికారులందరూ పొగాకు కు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా గౌరవ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్అన్బురాజన్ మాట్లాడుతూ పొగాకు సంబంధిత వ్యాధుల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 48 వేల మరణాలు సంభవిస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. పైన నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు పోలీసు అధికారులకు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో సహాయపడు



తుందన్నారు. కాట్పా చట్టం లోని సెక్షన్ 6 (బి) ప్రకారం విద్యాసంస్థలకి 100 యార్డులు (300 ఫీట్ల) పరిధిలో పొగాకు విక్రయించడం నిషేధం అని తెలిపారు. పెద్ద వయసుల వారు పొగాకు వ్యసనపు విషపు కోరల్లో చిక్కుకున్నప్పటికీని, పిల్లల్ని పొగాకు వ్యసనపరులు కాకుండా రక్షించడం, వాళ్ళని పొగాకు ఉత్పత్తులకు అలవాటు కాకుండా నిరోధించడం మన కర్తవ్యం అని తెలిపారు.

# మాతృ శిశు మరణాలను నివారించాలి

**– జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 2 మాతృ మరణము , ఆరు 6 శిశుమరణాలు కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృ మరణాలు శిశుమరణాలు నివారించాలని , ముక్యంగ.శిశు మరణం కానీ జరిగి నప్పుడు. మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు .ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు ,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని , ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 10 డెలివరీలు చేయాలనీ తెలిపారు . ఈ సమావేశంలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ .యుగంధర్ మాట్లాడుతూ రక్త హీనత




వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,కాన్పుకు కాన్పుకు ఎక్కువ సమయం వున్నా,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కువ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు . ప్రతి 100 మంది గర్భిణీ స్త్రీలలో 10 నుంచి 15 మంది హైరిస్క్ గర్భవతులు ఉంటారని అట్టివారిని మనం గుర్తించాలని , ప్రతి గర్భిణీ వారి సంబంధీకులతో మాట్లాడి బర్త్ ప్లాన్ చేయాలనీ ,ఊహించిన ప్రసవ తేదికి మూడు రోజుల ముందే ఆసుపత్రిలో చేర్పించాలని అలాగే ఆసుపత్రి నందే డెలివరీ జరగాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రుల కో –ఆర్డినేటర్ డా .పాల్ రవికుమార్ ప్రభుత్వ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్యులు డా శంకర్ నారాయణ ,మత్తుమందు వైద్యులు డాక్టర్. నవీన్ కుమార్ స్త్రీ వైద్య నిపుణులు డా పార్వతి ,ఎం పి హెఛ్ ఈ ఓ లక్ష్మన్న , ఎం పి హెఛ్ యస్ హేమలత సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికలు వస్తున్నాయనే పగటి వేషాలు..!

- 14 ఏళ్లు సీఎంగా ఉండి బాబు చేసింది శూన్యం
- వ్యవసాయం దండగ అని చెప్పిన ఘనుడు చంద్రబాబు
- ఓట్ల కోసం రైతులపై కపట ప్రేమ – టీడీపీ పాలనలో డిజైన్ లోపం వల్లే పోలవరం ఆలస్యం
- వైసీపీ అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి – మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం
- సీఎం జగన్ ప్రత్యేక చొరవతో అనంతలో అభివృద్ధి – ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్:** ఎన్నికలు వస్తున్నాయని తెలిసే టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పగటి వేషగాళ్ల మాదిరిగా జనం వద్దకు వస్తున్నారని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. అలాంటి నాయకులను విశ్వసించే పరిస్థితిలో ప్రజలు లేరని స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం రంగస్వామి నగర్‌లో 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహించారు. సంక్షేమ పథకాలతో పాటు స్థానికంగా చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బోర్డు, వైసీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు పేదల సంక్షేమం కోసం ఒక్క పథకం కూడా తీసుకురాలేదని అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబు..ఈ రోజు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ సీఎం జగన్‌పై కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. 2014లో టీడీపీ అధికారంలోకి వచ్చాక పోలవరంను నిర్వీర్యం చేసి, పట్టిసీమ పేరుతో డ్రామాలు ఆడారని అన్నారు. వాస్తవానికి కేంద్రం నిర్మించాల్సిన ప్రాజెక్టును కమీషన్ల కోసం చంద్రబాబు తీసుకుని అస్తవ్యస్తంగా మార్చారని తెలిపారు. టీడీపీ హయాంలో జరిగిన డిజైన్ లోపం కారణంగానే పోలవరం ప్రాజెక్టు ఆలస్యమైందన్నారు. రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని చెప్పారు. మహిళా సాధికారత వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు దోపిడీ చేస్తే ఈరోజు వాలంటీర్లు నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు.





కోవిడ్ వంటి పరిస్థితుల్లోనూ.. అనంతపురంలో వరదలు వచ్చిన సమయంలోనూ ఏ మాత్రం బెదరకుండా సేవలు చేశారన్నారు. అలాంటి వాలంటీర్లను దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నాలను ప్రతిపక్షాలు చేయడం దుర్మార్గమన్నారు. "పేదలకు మంచి చేస్తున్న జగన్ ముఖ్యమంత్రిగా వైదొలగాలంట.. పెత్తందారులకు దోచిపెట్టే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీ వాళ్లు ఒక్కట్కై అధికారంలోకి వచ్చి దోచుకుంటారంట.. ఇంతకన్నా సిగ్గుచేటు మరొకటి ఉంటుందా?" అని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కాకపోతే వాలంటీర్ల వ్యవస్థను కూడా తీసి వేస్తారని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే పరిస్థితి కూడా ఉండదన్నారు. గతంలో చంద్రబాబు పాలనకు..ఇప్పుడు జగన్ పాలనకు మధ్య తేడాను గమనించి మరోసారి వైసీపీని ఆదరించాలని కోరారు. అనంతపురం నగరంలో సీఎం జగన్ ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అనంతపురం నగరం మరింత అభివృద్ధి చెందాలంటే వైసీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ వీరా రామకృష్ణారెడ్డి, పార్టీ క్లస్టర్ కన్వీనర్ రమణారెడ్డి, నగర అధ్యక్షుడు చింత సోమశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి రాధాకృష్ణా, కార్పొరేటర్లు దుర్గాదేవి, శ్రీనివాసులు, టివి చంద్రమోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు రామచంద్ర, పాన్ సాధిక్, పెట్రోల్ వెంకటరాముడు, పుల్లన్న, నాగరాజు, లక్ష్మీనారాయణ, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## సూర్య కథనానికి స్పందన
## వంకపోరం భూమి ఆక్రమణపై
# రెవిన్యూ అధికారుల విచారణ

**– చదును చేసిన స్థలంలో నోటీసుబోర్డు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ ఆదేశం**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూడేరు మండలం గొటుకూరు గ్రామంలో చెక్‌డ్యామ్ సమీపంలో ఉన్న వంకపోరం భూమి అక్రమణపై సూర్యదినపత్రికలో గురువారం "యథచ్చేగా వంకపోరం భూమి అక్రమణ "కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై కూడేరు తహశీల్దార్ శేషారెడ్డి స్పందించి వెంటనే ఆర్ఐ ప్రసన్నకుమార్, గోటుకూరు విఆర్వో రుక్మిణి, సర్వేయర్‌లను ఆ గ్రామానికి వెళ్లి అక్రమణకు గురైన స్థలాన్ని సర్వే చేసి విచారించాలని ఆదేశించారు. వారు గోటుకూరు గ్రామానికి వెళ్లి అక్రమణకు గురైన వంకపోరం భూమిని పరిశీలించి విచారించారు. ఆనంతరం ఈ విషయాన్ని తహశీల్దార్ శేషరెడ్డికి వివరించారు. ఆయన మాట్లాడుతూ అక్రమణకు గురైన భూమి సర్వే నెం. 64లో ఉందని, దాదాపు 1.84 వంకపోరం భూమి ఉందని, ఇది ప్రభుత్వ స్థలమని, ఎవరు ఆక్రమించేందుకు వీల్లేదని , ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరంగా శిక్షార్హులని,ఆ స్థలంలో ప్రభుత్వ నోటీసు బోర్డు ఏర్పాటు చేయాలని గొటుకూరు గ్రామ విఆర్వో రుక్మిణికి తహశీల్దార్ ఆదేశించారు.





## పంట నష్టపోయిన రైతులందరికీ

# ఎకరాకు రూ.30వేలు పరిహారం అందించాలి

**- బికె పార్థసారధి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బికే పార్థసారథి పత్రికా ప్రకటన విడుదల చేశారు. వరుస పంటనష్టాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని కొట్టుమిట్టాడుతున్నారని, పలు కారణాల వల్ల పంటలు నష్టపోయిన వారికి పంటలబీమా లేదా ఇన్‌పుట్ సబ్సిడీ సక్రమంగా అందడం లేదని తెలిపారు. గత ఖరీఫ్‌లో సుమారు 4 లక్షల ఎకరాల్లో వేరుశనగ రైతులు పంటలు నష్టపోయారని, చాలామంది పేర్లు పరిహారం జాబితాలో లేవు, ఉన్నా బీమా కింద ఎకరానికి నాలుగువేల లోపే సహాయం రావడం దురదృష్టకరమన్నారు. అరటి, దానిమ్మ లాంటి ఉద్యాన పంటల రైతులకు మొండి చెయ్యి చూపారని, టమోటా రైతుకిస్తున్న పరిహారం ఒక్కరోజు కూలీ డబ్బులకన్నా తక్కువ ఉండటం గమనార్హం. ఇలాంటి అరకొర సహాయాలు బాధిత రైతులకు ఏమాత్రం ఊరట నివ్వవు. అందువల్ల జిల్లా వ్యాప్తంగా బీమా పరిహారంపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమౌతోందన్నారు. కొందరు రోడ్లపైకి వచ్చి ఆవేదన వ్యక్తం చేస్తే వారిపై పోలీసు కేసులు నమోదు చేస్తున్నారని, ఇంతటి దుర్మార్గాన్ని మునుపెన్నడూ చూడలేదని, 2022 ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా రూ. 1500 కోట్లకు పైగా పంట నష్టం సంభవించింది. కానీ అన్ని పంటలకు రూ.211.80కోట్లు మాత్రమే మంజూరైందని, అందులో వేరుశనగ రైతులకు అత్యల్పంగా రూ. 65.60 కోట్లు కేటాయించారని, పెద్దయెత్తున పంటలు నష్టపోయిన రైతులకు కంటి తుడుపుగా పరిహారమిచ్చి చేతుల దులుపుకోవాలనుకోవడం అత్యంత బాధ్యతా రాహిత్యమన్నారు. తెలుగుదేశం హయాంలో 2016 ఖరీఫ్‌లో పంటలు నష్టపోయిన ఉమ్మడి అనంతపురము జిల్లా రైతులకు రూ.1471.41కోట్లు సాయమందించి ఆదుకున్నామని, అందులో ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలోనే రూ. 1032.43 కోట్లు ఇచ్చిన ఆదుకున్న ఘనత ఆనాటి సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతిఏటా ఏదో ఒక రూపంలో పంటలు నష్టపోతున్నా, తగిన సహాయం మాత్రం అందడం లేదని, గడచిన నాలుగేళ్ళలో అనంతపురము జిల్లా రైతులకు పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ కింద అందిన మొత్తం రూ.1089.68కోట్లు, అందులో ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో నాలుగేళ్ళలో కేవలం రూ.111.63కోట్లు ఇచ్చారు. నష్టం కొండంత అయితే సాయం గోరంతలా ఉంది. వైసిపి సర్కారు వ్యవహారం ఇంత తక్కువ సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సీఎం జగన్‌కే చెల్లుతుందన్నారు. జిల్లాలో వర్షాధారంగా అత్యధిక పంటలు సాగుచేస్తున్నారు. వేరుశనగ, కంది, మొక్కజొన్న, పంటలు అధిక విస్తీర్ణంలో సాగు చేసారు. వేరుశనగ 2.05 లక్షల హెక్టర్లకు గాను 64978 హెక్టర్లలో సాగు అయ్యింది. కంది, పత్తి, మొక్కజొన్న, రాగి తదితర పంటలు వర్షాధారంగానే సాగు చేసారు. వేరుసెనగ పంట ఎండిపోయి తీవ్రంగా నష్టపోయి రైతులు అప్పుల ఉబిలో చిక్కుకొన్నారు. మొక్కజొన్న, పత్తి పంటలు చేనులోనే ఎండడిపోగా, చాలా చోట్ల వదిలివేసారు. జిల్లాలో 32 మండలాలు ఉండగా, 21 మండలాలకే జాబితాలో చోటు దక్కింది. పాక్షిక కరువు ప్రాంతాలుగా 14 మండలాలను ప్రకటించారని, అటు ఖరీఫ్ లో సాగు చేసిన వేరుసెనగ పంట తీవ్రంగా దెబ్బతిన్న 18 మండలాలకు భీమా వర్తించలేదన్నారు. శ్రీ సత్యసాయి జిల్లలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని, ప్రకృతి వైపరీత్యాలతో జిల్లా రైతాంగం ఎక్కువగా నష్టపోయిందని, తక్షణమే పంటలకు ఎకరాకు రూ.30,000 నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## వైసీపీ నాయకులు పెట్టిన కేసుల్లో

# హైకోర్టు బెయిల్ ఉత్తర్వులు మంజూరు

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పై ఇటీవల వైసిపి నాయకులు పెట్టిన అక్రమ కేసుల్లో హైకోర్టు బెయిల్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, వాటి ప్రతులను వన్ టౌన్ పోలీసులకు సమర్పించడం జరిగిందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలపై నాటి అధికార పార్టీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్ని కేసులు నమోదు చేసిన చట్ట ప్రకారం తాము ఎదుర్కొంటామని తెలిపారు. తెలుగుదేశం న్యాయవిభాగం రాష్ట్ర కోశాధికారి హైకోర్టు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది ఎంకే కాలువ అంజన్ రెడ్డి, ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెలుగుదేశం న్యాయ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంపి సుబ్బారావు ఇచ్చిన బేయిల్ ప్రత్రులను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, రూరల్ మండల కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు కోటికి రామాంజి, గొట్లూరూ జీవి, దాము, తలారి ప్రతాప్, జయరాం, నత్తి శ్రీరామ్ రెడ్డి, చిలకం సుధాకర్ రెడ్డి, భాష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీల సమస్యల పరిష్కారంలో

## దున్నపోతు పై వాన కురిసిన చందంగా ప్రభుత్వ చర్యలు

**- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి**

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అంగన్వాడి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం దున్నపోతు పై వాన కురిసినట్లు నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తుందని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి మండిపడ్డారు. తమ న్యాయ పరమైన , దీర్ఘకాలిక సమస్య ల పరిష్కారం కోసం పట్టణం లోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు గురువారం నారీ మణులు ఆందోళన చేపట్టిన విషయం తెలుసుకున్న గుండుమల తరలి వచ్చి సంఘీభావం తెలిపి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు . తొలుత కటిక నేల పైన అంగన్ వాడిలు ఆందోళనకు దిగిన మహిళల ను చూసి చలించిపోయిన గుండుమల ఆఘమేఘాలపై పందిరిని తెప్పించి పరిపించి మానవీ నియతిను చాటుకున్నారు . ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల డిమాండ్లను మానవీయతతో పరిష్కరిస్తామన్నారు.అంగన్వాడీ లపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకంత కక్ష సాధిస్తున్నారన్నారని మండి పడ్డారు .అంగన్వాడీల న్యాయ పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు . అంగన్వాడీల నిరవధిక సమ్మె మూడో రోజుకొనసాగుతుంది తమడి మాండ్లుపరిష్కరించకపోతే సమస్యను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్రప్రభుత్వాన్నిహెచ్చరించారు . ఆందోళన లో భాగంగా అంగన్ వాడీలు మోకాళ్ళ పై కూర్చోని నిరశన చేపట్టారు. దీక్షలోఅంగన్వాడి మండల అధ్యక్షులు పద్మావతి, ఉష ,శ్రీదేవిలు మాట్లాడుతు ప్రభుత్వం అంగన్వాడీలపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని కనీస వేతనం 26,000 అందించడంతో పాటు ,రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు, వేతనంలో సగం పింఛన్, ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలన్నారు.అన్ని యాప్లు కలిపి ఒకే యాప్ గా మార్చాలని,2017 పెండింగ్లో ఉన్న టిఏ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు . వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించడంతో పాటు, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్స రాలుపెంచాలన్నారు.సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు, వేసవి సెలవులు ఇవ్వాలని పేర్కారు. అదేవిధంగా రాజకీయ నాయకుల వేధింపులను అరికట్టాలని ఈ సందర్భం గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్ ' లక్ష్మీనారాయణ' సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్ ,డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమూర్తి .,కార్యదర్శి పుల్లయ్య చౌదరి . తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు. కౌన్సిలర్ ఉమాశంకర్'నాయకులు సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి . ఓబన్న ' మార్కెట్ బాబు ' రమేష్ , రాజు .బేగర్లపల్లి రవి . శంకర్ ' అంగన్వాడి అధ్యక్షురాలు పద్మావతి, జిల్లా కార్య దర్శి శ్రీదేవి , జిల్లా నాయకురాలు ఉష , కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు



## అంగన్వాడీ కార్యకర్తల

# డిమాండ్లను నెరవేర్చాలి

**-హిందూపురం పార్లమెంటరీ**
**బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**
**-అంగన్వాడి సమ్మెకు మద్దతు తెలిపిన టిడిపి నాయకులు....**



**రామగిరి మేజర్ న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలని హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు గురువారం రామగిరి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షను నిర్వహించారు. అంగన్వడి కార్యకర్తల నిరాహార దీక్షకు కుంటిమద్ది రంగయ్య సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా కుంటిమద్ది రంగయ్య మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు నెలసరి వేతనం 26,000 తక్షణం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ కంటే అదనంగా నెలసరి వేతనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం హామీని నెరవేర్చలేదని తక్షణమే అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హత ఉన్నవారికి రాజకీయ జోక్యం లేకుండా పదోన్నతులు కల్పించాలన్నారు. పదవీ విరమణ సమయంలో అంగన్వాడి కార్యకర్తలకు రావాల్సిన బెనిఫిట్స్ తో పాటు అదనంగా 5 లక్షల ప్రభుత్వం బెనిఫిట్స్ రూపకంగా మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో అంగన్వాడి కార్యకర్తలు మృతి చెందితే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. కార్యకర్త ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం

**-ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్,**
**-నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంక్ సేవక్స్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మా న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటాలను కొనసాగిస్తూనే ఉంటామని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంక్ సేవక్స్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాయగూరల మార్కెట్ వద్ద గల ప్రధాన తపాలా కార్యాలయం ముందు మూడవరోజు ఉద్యోగులు తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అబ్దుల్ మునాఫ్ మూడు రోజులుగా తాము సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందిం చకపోవడం బాధాకరమని తెలిపారు. 2016 వ సంవత్సరములో కమలేష్ చంద్ర కమిటీ రిపోర్ట్ ఇచ్చిన హామీలలో భాగంగా ఎనిమిది గంటల పని దినాన్ని సీనియర్ ఇంక్రిమెంట్లు ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ 180 రోజుల సెలవులు దాచుకొని నగదుగా మార్చుకునే సదుపాయాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిచో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు జరుపుతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 12,24,36 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, కుటుంబ సభ్యులతో సహా వైద్య సౌకర్యం కల్పించాలని, ఏడవ వేతన కమిటీలో జిడిఎస్లకు అమలు కానీ అన్ని అంశాలను వెంటనే అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా టార్గెట్స్ మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను వెనువెంటనే ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బాచారి, అమర్నాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, షఫీ, నాగిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మనోహర్, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

### అనారోగ్యంతో మృతి చెందిన

# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

**– జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రూ3.53 లక్షల చెక్కు అందజేత**



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం అర్బన్ పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్ సురేష్ పని చేస్తూ ఈ ఏడాది అక్టోబర్ 25 వ తేదీన అనారోగ్య కారణాలతో చనిపోయాడు. 2009 బ్యాచ్ నకు చెందిన ఈయన సహచర బ్యాచిమేట్స్ మానవతాధృక్పథంతో సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలన్న సంకల్పంతో రూ. 3.53 లక్షలు పోగు చేశారు. ఈ మొత్తాన్ని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చెక్కు రూపంలో మృతుడి భార్య సుజాతకు అందజేశారు. సురేష్ బ్యాచిమేట్స్ ను జిల్లా ఎస్పీ అభినందించారు. సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## 28వరోజు అయ్యప్ప ఆలయంలో అన్నదానం



**ఓబుళదేవరచెరువు,మేజర్ న్యూస్ :**మండల కేంద్రానికి అతి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో 28వరోజు గురువారం మండల కేంద్రానికి చెందిన వ్యా యామ ఉపాధ్యా యుడు గోపీ,శారద దంపతులు కుటుంబ సభ్యులతో కలసి 369మంది అయ్య ప్పస్వామి మాల ధారణ భక్తులకు అన్నదానం భిక్ష సౌకర్యం కల్పించినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డు తెలిపారు. ముందు గా శ్రీ అయ్యప్ప స్వామి వారికి పూజలు నిర్వ హించి అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించినట్లు తెలి పారు. ప్రతి యేటా శాశ్వత అన్నదాతలు మాలధారణ భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పించడం శుభపరిణామమని, ఆలయం లో బిక్ష పెట్టేందుకు అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డుకు దాతలు ధన్యవా దములు తెలిపారు.

## వివాహానికి హాజరైన వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప



రాయదుర్గం టౌన్ న్యూస్ : వివాహంతో కావాలి మీ జీవితంఆనందమయం అని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప నూతన వధూవరులను ఆశీర్వదించారు. బసాపురం బొమ్మయ్య వారి ఆహ్వానం మేరకు గురువారం ఆయన ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న ఇతర సభ్యులతో కలిసి రాయదుర్గం పట్టణంలోని హటకారేశ్వర స్వామి ఆలయంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని పవిత్ర, ఎర్రిస్వామి నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం హంపన్న వారి ఆహ్వానం మేరకు రాయదుర్గం మండలం మల్లాపురం వద్ద విప్రమలై లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని బి. స్రవంతి, డి.రంగస్వామి నూతన దంపతులను దీవించారు. ఈ వివాహ వేడుకల్లో ఆయన వెంట ఆ సేవా సమితి సభ్యులు సిద్ధలింగప్ప, పై తోట ముత్తయ్య, అజయ్ టైలర్ రఘు, జోగప్ప, మాజీ సర్పంచ్ సుంకన్న, మిత్రుడు విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పుంగనూరులో ఏమాత్రం తగ్గని మంత్రి పెద్దిరెడ్డి ఆగడాలు

**– బీసీవై నాయకులు వరప్రసాద్ యాదవ్**

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఈ సందర్భంగా బీసీవై నాయకులు వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూమాకు ఊహ తెలిసిన పైనుండి కమ్మరెడ్లు అధికారంలో ఉన్నప్పుడు వారి పెత్తనం జరిగే నియోజకవర్గాలలో పోలీస్ స్టేషన్కు వెళ్లి ధైర్యంగా ఈ విధంగా పేదలకు అండగా నిలబడే వ్యక్తి ముఖ్యంగా బీసీ, వ్యక్తి అందులో యాదవ్ ఇలా మాట్లాడడం మాకు తెలియదు ఇంతవరకు యాదవ కులంలో పుట్టిన ఏ వ్యక్తి ఈ విధంగా మాట్లాడిన సందర్భం లేదు, అందుకోసం అందరికీ ముఖ్యంగా ప్రతి ఒక్క యాదవ బిడ్డకు చేతులు జోడించి నమస్కరిస్తున్నాను ఇలాంటి వ్యక్తి మనకు, బీసీ ఎస్టీ. ఎస్సీ మైనారిటీ కులాలకు ఎంతో సపోర్ట్ గా ఉంటాడని భావిస్తున్నాను. అందుకోసం రాబోయే ఎలక్షన్లలో దయచేసి ఇలాంటి వ్యక్తిని మనం ఎన్నుకుంటే బాగుంటుందని నా భావన. అధికారం లేకుండనే బడుగు బలహీన వర్గాలకు సపోర్ట్ చేసే వ్యక్తి అధికారంలోకి వస్తే ఏ విధంగా మనకు అండగా నిలబడతాడో ఒక్కసారి మనస్సాక్షిగా మీరు ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ఒక్క అవకాశాన్ని మనమందరము సద్వినియోగం చేసుకోవాలి ఎందుకంటే ఒక్కసారి మనము వారు ఇచ్చే ఉచిత పథకాలకు, బిర్యానీ ప్యాకెట్లకో, మందుకో, లోబడి వారికి ఓటు వేశామే అనుకో.... మరి ఐదు సంవత్సరాలు మనము అడక్కు తినే పరిస్థితి ఉంటుందని మీరందరూ గమనించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఆశా వర్కర్ల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలి



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** ఆశా వర్కర్ల న్యాయమైన కోర్కెలను తీర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఆశ వర్కర్లు కోర్కెల సాధనకై 36 గంటల దీక్షను గురువారం చేపట్టారు. ఈ దీక్షకు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం నాయకులు ఇంతియాజ్, సిఐటియు జిల్లా కార్యదర్శి , ఈఎస్ వెంకటేష్,ఆశా వర్కర్ల గౌరవాధ్యక్షులు సాంబయ్య, బాబావలి,జిల్లా ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు శ్రీదేవి, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం వామపక్షాల నేతలు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమవుతారని, మీ హక్కులు సాధించుకోవడం కోసం వారి అండ ఎంతో అవసరమన్నారు. ఆశాల న్యాయమైన కోర్కెలను తీర్చడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని,జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉద్యోగులు,కార్మికులు, సామాన్య ప్రజలు సైతం ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోవడంతో ప్రజలు జీవన స్థితిగతులు చిన్నాభిన్నమవుతున్నాయని, ఆశాలకు, అంగన్వాడీలకు జీతాలు పెంచడానికి డబ్బులు లేవు కానీ తన సలహాదారులు కోసం కోట్లు జీతాలు పంచి పెడుతున్నారన్నారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వలన అన్ని వర్గాల ప్రజలు నష్టపోతున్నారని, మహిళలకు 33% రిజర్వేషన్ ఇస్తున్నట్టు పేర్కొన్న ప్రభుత్వం అమలులోకి తేవడం లేదన్నారు. ఆశాల కోర్కెలు సాధించేంతవరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## ఆమ్ ఆద్మీ జిల్లా కౌన్సిల్ సమావేశం

తాడిపత్రి మేజర్ న్యూస్: ఆమ్ ఆద్మీ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలోపేతానికి అనేక కార్యక్రమాలతో చేపడుతుంది. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా నగరంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లాస్థాయి కౌన్సిల్ సమావేశం ప్రెస్ క్లబ్ కాన్ఫరెన్స్ మీటింగ్ హాల్ నందు గురువారం జిల్లా అధ్యక్షుడు నల్లని రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సిరా రమేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో 25 ఎంపి స్థానాలు, 175 ఎమ్మెల్యే స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రమేష్ నాయుడు మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ రాబోయే ఎలక్షన్లలో తప్పక విజయం సాధిస్తుందని తెలిపారు. బూతు స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేయడం కోసమే కౌన్సిల్ సమావేశం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సమావేశానికి అనంతపురం జిల్లా కమిటీ నాయకులు మసూద్ వలి, వెంకట రమణ బాబు, మహమ్మద్ గౌస్,అడ్వాకేట్ చంద్ర శేఖర్, అమర్నాథ్ రెడ్డి, వేణుగోపాల్, జుబేర్, జీలాన్ భాష, రాఘవేంద్రమ్మ, వరలక్ష్మీ, రవి రావ్, అడ్వాకేట్ శ్రీనివాస్, భాషా, హరికృష్ణ యాదవ్, జిల్లాలోని అన్ని నియోజకవర్గ ఆమ్ ఆద్మీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్లు,మండల గ్రామ కన్వీనర్లు , పార్టీ వాలేంటీర్లు పెద్దయెత్తున హాజరయ్యారు.




## ఆధునిక, సేంద్రియ పద్ధతులు పాటించాలి : డిఆర్సి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** రైతులు సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, యాంత్రి కరణ, భూసార పరిర క్షణ కోసం సేంద్రియ పద్ధతి పాటించాలని తద్వారా అధిక దిగుబ డులు సాధించవచ్చుని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలని వ్యవసాయ శాఖ డిఆర్సి విద్యావతి తెలిపారు. గురువారం మండల పరిధిలోని రామస్వామి తండాలో నిర్వహించిన పొలంబడి కార్యక్ర మంలో పాల్గొన్నారు. పొలంబడి కార్యక్రమం ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై ప్రతి వారము అధికారులు ఎటువంటి సూచనలు సలహాలు అందిస్తు న్నారన్న విషయాన్ని రైతుల నుండి తెలుసు కున్నారు. పంట యాజ మాన్య పద్ధతులు, కలుపు నివారణ, ఎరువుల వినియోగం, నాణ్యమైన విత్తనాల సేకరణ, అధిక దిగు బడి వంటి విషయాలు పై రైతులు అధికారుల నుండి సకాలంలో సల హాలు సూచనలు తీసుకొని పాటించాల న్నారు. రబి పంట సాగు గురించి వివరిం చారు. పొలంబడిలో నమోదు అయ్యే సాగు చేసిన నాణ్యమైన పంటను ధ్రువీకరించి ప్రభుత్వం, ప్రభుత్వ అనుబంధ సంస్థల ద్వారా అధిక ధరలకు కొనుగోలు చేసేలా అధికారులు కు సూచించారు, రబి పంట నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొడ రాళ్లపల్లి, రామ స్వామి తండాల సర్పంచులు నాగభూషణ, మినీ బాయ్, ఏడీఏలు సనావుల్లా సత్యనారా యణ, వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనరసింహ, వ్యవసాయశాఖ సిబ్బంది పొలంబడి రైతులు పాల్గొన్నారు.



## ఎన్నికల అధికారులను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**– ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం సమర్పించిన పరిమి సోమశేఖర్ నాయుడు**

తాడిపత్రి మేజర్ న్యూస్ :ఎన్నికల అధికారులను తప్పుడు సమాచారంతో తప్పుదోవ పట్టిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని %బచీఖజ% రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, %దీూా%-1 పరిమి సోమశేఖర్ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, తప్పులు తడక లేని ఆరోగ్యకరమైన ఓటరు జాబితాను రూపొందించాలని ఎన్నికల కమిషన్ అదేశించి ఆ ప్రకారం ఎన్నికల విభాగం అధికారులు పని చేసేలా ఆదేశాలు జారీ చేసిందన్నారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితా సవరణ సమయంలో కొందరు వ్యక్తులు చట్ట విరుద్ధంగా, ఎన్నికల కమీషన్ ఆదేశాలను, నిబంధనలకు విరుద్ధంగా దరఖాస్తు చేస్తున్నారని తెలిపారు. కొన్ని బూత్ ల్లో బతికి ఉన్న వారి పేరు మీద ఫారం-7దరఖాస్తులు చేస్తున్నారు. 251వ బూత్ లోను, రూరల్ పరిధిలోని 194వ బూత్ పరిధిలో బ్రతికి ఉన్న ఓటర్లు చనిపోయారని ఫారం-7దరఖాస్తు చేశారన్నారు.
వాలంటీర్ల పేరుతో, వీరాపురంలోని ఓట్లకు వెలమకూరు వ్యక్తి ఫారం-7 దరఖాస్తు చేశారన్నారు. ఒక్కొక్కరూ పదుల సంఖ్యలో దరఖాస్తులు చూస్తున్నారని, కుట్ర పన్ని తప్పుడు సమాచారంతో దరఖాస్తు చేసి ఎన్నికల విభాగం అధికారులను తప్పుదోవ పట్టించడం, సమయాన్ని వృథా చేయడం, ఇబ్బందులను గురి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఇలాంటి వాటికి తావు లేకుండా చూడాలని కోరారు. అలాగే ఫారం-8 మైగ్రేషన్, ఫారం-7 దరఖాస్తులపై సమగ్ర విచారణ చేపించాలన్నారు. కార్యక్రమం లో క్లస్టర్ ఇంఛార్జి అజ య్, సెల్ అధ్యక్షుడు నాగేంద్ర, శ్రీనివాసులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# రెండో రోజు అంగన్వాడి కార్యకర్తల నిరసన



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** పట్టణ మారుమూల గ్రామాల లో గర్భవ తులు బాలింతలు, చిన్నారులకు సకాలంలో వైద్య సేవలు సలహాలు, వారి సం రక్షణ, పౌష్టి కాహార పంపిణీ ద్వారా వెలకట్టలేని సేవలం దిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు సహాయకులు దుర్భర జీవనం సాగిస్తున్నారని ప్రభుత్వం వారి న్యాయమైన హక్కులు సమస్యలు తక్షణమే పరిష్కరిం చాలని ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు కోరారు. గర్భవతులు బాలిం తలకు సకాలంలో ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అంది స్తూ వారి ఆరోగ్య పరిర క్షణకు వారు ఎంతో కృషి చేస్తున్నారని వారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హక్కుల సాధన కోసం చేపట్టిన అంగన్వాడీల నిరాహార దీక్ష మూడవరోజు సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాల యం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో తెలుగుదేశం, సిపిఐ సిపిఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు సంఘీభావం ప్రకటిం చారు. ఈ కార్యక్ర మంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మనోహర్, రంగనా యకులు, సిపిఐ నాయకులు శ్రీనివా సులు, సిపిఎం నాయకులు బండల వెంకటేష్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు బాసినేని ప్రభా కర్, నిస్సార్, మండల వ్యాప్తంగా గల అంగ న్వాడీ కార్యకర్త లు పాల్గొన్నారు.

# నేడు బెలుగుప్పలో జగనన్నకు చెబుదాం

**- జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** ఈనెల 15వ తేదీన బెలుగుప్పలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతివారంలో బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా బెలుగుప్ప మండల ప్రజల కోసం ఈనెల 15వ తేదీన శుక్రవారం బెలుగుప్ప మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.బెలుగుప్ప మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం 09:30 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని బెలుగుప్ప మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు

# గుర్తు తెలియని వాహనం ఢీ : ఏడు గొర్రెలు మృతి

**రొళ్ల, మేజర్ న్యూస్ :** రొళ్ల మండలంలోని కల్లురొప్పం దగ్గర హైవే మీదుగా వెళుతున్న గొర్రెల మందపై గురువారం సాయంత్రం మడకశిర వైపు నుంచి రొళ్ల వైపు వస్తున్న గుర్తు తెలియని వాహనం దూసుకువెళ్లడంతో ఏడు గొర్రెలు అక్కడి కక్కడే మృతి చెందాయి. అక్కడున్న స్థానికులు వెంటనే స్థానిక స్టేషన్ కు సమాచారం అందించారు. స్థానిక పోలీసులు సమీపంలో ఉన్న స్టేషన్ లకు అలర్ట్ చేస్తూ వాహనాన్ని గుర్తించడానికి ప్రయత్నం చేశారు.

# బర్రెలక్క మాట సరే... షర్మిలక్క పరిస్థితి ఏమిటి?

**- ఓటమి భయంతో పవన్ కళ్యాణ్‌పై సీఎం ఆరోపణలు...**

**- జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ఎన్నికల్లో జనసేన అభ్యర్థులను బర్రెలక్క ఓట్ల శాతంతో పోల్చిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదే తెలంగాణలో కనీసం పోటీ కూడా చేసేందుకు భయపడిన షర్మిల గురించి ప్రస్తావిస్తే చాలా బాగుండేదని... రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అనవసర ఆరోపణలు చేస్తున్నారని జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జీవితం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెరిచిన పుస్తకమే అన్నారు. అవినీతి అక్రమాలు కుట్రలు కుతంత్రాలు కుటిల రాజకీయాలతో ప్రజలను మరొక్కసారి ఏ మార్చాలని సీఎం జగన్మోహన్ రెడ్డి పడరాని పాట్లు పడుతున్నారన్నారు. ఎలాంటి అవినీతి మరకలు లేని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక సీఎం జగన్మోహన్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని... వైసిపి ప్రభుత్వాన్ని కుప్ప కూల్చడంతో పాటు జనసేన టిడిపి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రతి జన సైనికుడు పని చేస్తాడని భవాని రవికుమార్ పునరుద్ఘాటించారు. వైసిపి ప్రభుత్వ పతనం ప్రారంభమైందని.. ఇక రోజులు లెక్క పెట్టుకోవడమే అధికార పార్టీ కి మిగిలిందన్నారు. నీతి నిజాయితీ కలిగిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై మీరు ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని.. ప్రతిపక్షాల గురించి ఆలోచించడం మానేసి మీ పార్టీకి రాజీనామా చేసిన రాజీనామా చేయబోయే ఎమ్మెల్యేల గురించి ఆలోచిస్తే బాగుంటుందని భవాని రవికుమార్ హితవు పలికారు.



## పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణులయ్యేలా

# చూడాల్సిన బాధ్యత వార్డెన్లదే..

**- సాంఘిక సంక్షేమ శాఖ జేడి మధుసూదన్ రావు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ వసతి గృహాల్లో ఉంటూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాల్సిన బాధ్యత ఆయా వసతి గృహాల వార్డెన్లదేనని సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావు పేర్కొన్నారు. గురువారం ఆయా సహాయ సంక్షేమ అధికారులు, వార్డెన్ లతో దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్ లో జెడి ఎస్.మధుసూధన రావు , జిల్లా గిరిజన సంక్షేమాధికారి అన్నాదొర ఆధ్వర్యములో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో భాగంగా మార్చి-2024 లో జరగబోయే పదవ తరగతి పరీక్షల కొరకు వసతి గృహ విద్యార్థుల సన్నద్ధత, 100 శాతం ఉత్తీర్ణత సాధించుటకు తీసుకొనవలసిన చర్యలు, ప్రణాళికా బద్ధంగా కార్యాచరణను రూపొందించుట, వారాంతపు సెలవుల్లో విద్యార్థులకు మాదిరి పరీక్షలను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. చదువులో వెనకబడ్డ విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించి వారు చదువులో ముందజలో ఉండేలా తయారు చేయాలని సూచించారు. ప్రస్తుతము శీతల పవనాల ద్వారా వాతావరణములోని మార్పుల వలన పలు రకములైన శ్వాసకోశ వ్యాధులు మరియు చలి జ్వరం వంటి వ్యాధుల బారిన విద్యార్థులు పడకుండా అన్నీ రకములైన నివారణ చర్యలను తీసుకొనవలెనని సూచించారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలని, ఈ సమయములో వారు అనారోగ్యం బారిన పడితే, అది వారి చదువు పై దుష్ప్రభావం చూపుతుంది అని అన్నారు. సమయ పాలన మరియు క్రమ శిక్షణ విద్యార్థులలో అలవడేలా చూడాలని సూచించారు. విద్యార్థులలో పరీక్షల ను ఎదుర్కొనేప్పుడు సహజంగా వారిలో ఏర్పడే ఆందోళన మరియు భయాలను దూరం చేయుటకు ఇప్పటికే విషయ పరిజ్ఞానము అపార అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే స్టడీ క్యాంపులు మరియు మోటివేషనల్ క్లాసులు నిర్వహించడము జరిగినదని, దీని వల్ల పరీక్షలను ఎదుర్కొనడానికి వారిలో కొంత ఆత్మ స్థైర్యం కలిగినప్పటికీ వసతి గృహ సంక్షేమాధికారులు విద్యార్థులకు నిరంతర ప్రోత్సాహము అందించాలని, సానుకూల వాతావరణం కల్పించాలని సూచించారు. పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఉపయోగపడే ఆల్ ఇన్ వన్ గైడ్ లను మరియు ఒక రఫ్ నోట్ బుక్ ను త్వరలోనే ప్రతి ఒక్క పదవ తరగతి విద్యార్థికి అందేలా చూస్తామని సూచించారు. గొప్ప లక్ష్యాలను ఎంచుకోవడము, అందుకు అనుసరించవలసిన క్రమశిక్షణ, సమయ పరిపాలనతో, నైతిక విలువలతో కూడిన జీవన శైలిని అవలంబించుట వంటి వ్యక్తిత్వ వికాస అంశాలపై విద్యార్థులతో సంభాషించుట వలన వారికి మానసికంగా బలంగా వృద్ధి చెందెదరని సూచించారు. విద్యార్థుల భద్రత, సంక్షేమము, విద్యా మరియు ఆరోగ్యము ఇటువంటి అంశాల పై నిర్లక్ష్యము వహించరాదని తెలిపినారు. సహాయ సంక్షేమాధికారులు వసతి గృహాల పరిశీలన కొరకు వెళ్లినప్పుడు విద్యార్థులు చదువులో ఏపాటి స్థాయిలో ఉన్నారో గమనించవలెనని సూచించారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అనుత్తీర్ణత చెందితే దానికి సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారిని బాధ్యులను చేసి శాఖా పరమైన చర్యలను తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## ఆపాస్ రాష్ట్ర శాఖకు

# ఉపాధ్యాయుల ఎన్నికపై హర్షం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం పశ్చిమ రాయలసీమ జోనల్ బాధ్యులుగా శ్రీ పొట్టి శ్రీరాములు స్కూల్లో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్న . వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం %డ% సత్యసాయి జిల్లాల పర్యటన కార్యకర్తగా బత్తలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు టీచర్ గా పనిచేస్తున బి. రాజేంద్రప్రసాద్ నీ రాష్ట్ర శాఖకు ఎన్నికయ్యారు. దీంతో గురువారం ఆపాస్ అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి మరియు ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి, కోశాధికారి రాఘవేంద్ర గుప్తా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణస్వామి, సీనియర్ నాయకులు భాస్కరయ్య, మల్లికార్జున రెడ్డి, రాజశేఖర్, గోపీచంద్ ,కారుమంచి, హర్షవర్ధన్ మహిళా కన్వీనర్ మంజుశ్రీ ,నరహరి దొనస్వామి, పవన్ తదితరజిల్లా శాఖ పక్షాన అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్

# రూ.5 లక్షలు ఇవ్వాలి

రొళ్ల, మేజర్ న్యూస్ : అంగన్వాడీ రిటైర్మెంట్ ఉద్యోగులకు బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడవరోజు గురువారం తహసీల్దార్ కు వినతి పత్రం అందించి కార్యాలయం ఎదుటతమ డిమాండ్స్ పరిష్కరించాలని నినాదం తో సాధనకు నిరసన తో ధర్నా చేపట్టారు.ముఖ్యంగా రూ.26 వేలు జీతం ఇవ్వా లని, సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, హెల్పర్లకు ప్రమోషన్ కల్పించి ఆదుకోవాలని అలాగే మినీ వర్కర్లను మెయిన్ సెంటర్ వర్కరలుగా అవకాశం కల్పించాలని డిమాండ్ లో పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమనికి టీడీపీ నాయకులు మద్దతుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకురాలు శ్రీదేవి, సీఐటీయూ నాయకులు రామాంజినేయులు, మండలం అంగన్వాడీ నాయకులు ఇందిరమ్మ, మంజుల, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చెడు అలవాట్లకు దూరంగా ఉండండి : ఎస్ఐ



ఓబులదేవర చెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొండకమర్ల జడ్పీ హైస్కూల్ నందు గురు వారం ఎస్సై మల్లికా ర్జున రెడ్డి జిల్లా అధికా రుల సూచనల మేరకు విద్యార్థులతో సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి కోవాలని ఆయన తెలిపారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే శాంతియుతంగా పరిష్కరిస్తామన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి అలాంటి సమస్యలు ఏమైనా వస్తే పోలీ సులకు తెలపాల న్నారు. ఎట్టి పరిస్థితు ల్లోనూ బాల్య వివాహం ప్రోత్సహించకూడదని అలా ప్రోత్సహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడిన, సహకరిం చిన ,కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన అంగన్వాడీల నిరసన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు మూడు రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. వీరికి సిఐటియు మద్దతు పలికారు. అంగన్వాడి కార్య కర్తలు, స్థానిక బిఎస్ఎన్ఎల్ టవరు వద్ద నుండి నుండి తహసిల్దార్ కార్యా లయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటి యు నాయకులు అంగన్వాడి కార్యక ర్తలు మాట్లాడుతూ తమకు వేతనాలు పెంచి పదోన్నతులు కల్పించి, రిటైర్మెంట్ బెన్ఫిట్, కల్పించి, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన కోర్కె లను, పరిష్కరిం చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, సీఐటీయు నాయకులు రమణ, శ్రీరాములు, కుళ్లాయప్ప, లక్ష్మి నారాయణ, అంగ న్వాడి కార్యకర్తలు, మణిమాల, రంగమ్మ, విమలమ్మ, ఆదిలక్ష్మి, , ఆశీర్వాదమ్మ, తో పాటు అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.



## అసత్య ప్రచారాలు చేయడం సరి కాదు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ గురుకులాల పాఠశాలలపై కొందరు పనికట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇది సరైంది కాదని దళిత సంఘాల నాయకులు కేపీ నారాయణస్వామి, ఎన్. యల్లన్న,ఎం ఓబుళపతి, బడిగి రాజు, ఎం.రామాంజియులు,నగేష్, మధు,శీనా, ప్రకాష్, కేపీరాజు పేర్కొన్నారు. గురువారం వారు నగరంలో విలేకరుల సమావేశంలో అంబేద్కర్ గురుకులాలు దళిత విద్యార్థుల పాలిట దేవాలయాలని, ఇక్కడ చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. గురుకులాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నారని కొనియాడారు. ఏదో చిన్న చిన్న వాటికి కూడా అంబేద్కర్ గురుకులాల ప్రతిష్ట దెబ్బతీసేలా పోస్టులు, ప్రచారాలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు.

## బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు నల్లమాడలో బాబు షూరిటీ.. భవిష్య త్ గ్యారంటీ కార్యక్రమం గురువారం ఆ పార్టీ నాయకులు ఇంటింటా తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన జనరం జికమైన మేనిఫెస్టో ప్రజల మన్ననలను చురగొంటుంది. ఈ పథకాలను చూసి సామాన్యుల నుంచి మేధా వి వర్గం ప్రతి ఒక్కరు ప్రశంసిస్తు న్నారు. సామాన్యులకు భరోసా కల్పించే విధం గా వాళ్ళ కుటుంబానికి భద్రత కల్పించే విధం గా ఉంటుంది. సామా న్యులను ఉన్నత స్థాయిలో ఉంచే విధంగా ఉంటుంది. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రశంసించే విధంగా ఉందం టున్నారు.రాష్ట్ర భవిష్య త్తును దృష్టిలో ఉంచుకొని అన్ని సామాజిక వర్గాలు సమన్యాయం జరిగే విధంగా ఉండేందుకు చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రా నికి పూర్వ వైభవం వస్తుందని తెలుగు దేశం పార్టీ 2024లో అత్యధిక మెజార్టీతో స్థానాలను కైవసం చేసుకుని అధికారం చేపట్టడం ఖాయం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో పల్లె రఘునాథ్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుస్తారన్నారు. కార్య క్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగభూ షణం నాయుడు ,మైలే హరినాథ్, పఠాన్ బాబావలి, మహే ష్ ,శంకర్ నాయక్, ఎస్ కేశవరెడ్డి దస్తగిరి నూర్ భాషా సూర్యనా రాయణ ఫ్యామిలీ, మనీషా, పూల రామ య్య తెలుగుదేశం నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

తనకల్లు, మేజర్ న్యూస్ : అంగన్వాడి సమస్యలు పరిష్క రించే వరకు సమ్మె చేస్తామని సిఐటి యు నాయకులు పేర్కొ న్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గురువారం అంగ న్వాడీ కార్యక ర్తలు, ఆయాలు తోపా టు సిఐటి నాయకులు సమ్మె సాగిం చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శివన్న, వెంకటరమణ మాట్లాడు తూ గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంట ర్ అద్దెలు, టిఏ బిల్లు లు తక్షణం చెల్లించా లని, ఆయాల ప్రమో షన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించా లని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించా లని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయా లని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వా డీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ (ఎఫ్.ఆర్.ఎస్) వచ్చా క అంగన్వాడీ సెంటర్లో పిల్లల పౌష్టికాహారం పని పక్క కుపోయి బాలింతలు చుట్టూ ఇళ్లకు, హాస్పి టల్స్ చుట్టూ అంగన్వాడీలు తిరగాల్సి వస్తుం దన్నారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నాయకులు వివి రమణ, శివన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న, సిఐటియు నాయ కురాలు భాగ్యమ్మతో పాటు మండలంలోని అంగనవాడి కార్య కర్తలు, ఆయాలు పాల్గొన్నారు.



## 20న విజయవాడలో ధర్నాకు తరలిరండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉపాధి హామీ పనులు కల్పించడం,కరువు నివారణ చర్యలు చేపట్టడం, గ్రామీణ ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాలకు వలసలు నివారించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవ రెడ్డి విమర్శించారు.ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆసంఘం నాయకులు నాగరాజు,శ్రీనివాసులుతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ కింద ఏడాదికి వంద రోజులు పని కల్పించాలని, వలసలు కరువు నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణం ప్రతి గ్రామంలో ప్రారంభించాలని ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో 2,40,000 కోట్లు రూపాయలు నిధులు కేటాయించాలని ఉపాధి హామీ జాబు కార్డ్ లోని ప్రతి కూలీకి 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20 న విజయవాడ నగరంలోని ధర్నా చౌక్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నామని అనంతపురం జిల్లా నుండి వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అనంత అభివృద్ధిని కళ్ళుండి చూడలేని జనసేన నాయకులు

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:** అనంత నగరపాలక సంస్థలు జరుగుతున్న అభివృద్ధిని కళ్ళుండి చూడలేకపోతున్నారని మేయర్ మహమ్మద్ వసీం ధ్వజమెత్తారు. ఎన్టీఆర్ మార్గ్ లో ప్లాంటేషన్ పనుల్లో అవినీతి జరిగిందని జనసేన నాయకులు చేసినా ఆరోపణలపై డిప్యూటీ మేయర్ కోగ టం విజయ భాస్కర్ రెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్ల బేగ్ తో కలిసి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చరవుతో అనంత అభివృద్ధి లో దూసుకుపోతుందన్నారు. 15 సంవత్సరాలు కాలం నుంచి పెండింగ్లో ఉన్న ఎన్టీఆర్ మార్గ్ ను అభివృద్ధి చేసిన ఘనత వైసీపీ దేని అన్నారు. జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఎన్టీఆర్ మార్గంలో చేపట్టిన ప్లాంటేషన్ పనుల్లో ఎటువంటి అవినీతి జరగలేదన్నారు. నేరుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వచ్చి చూసిన తమకు అభ్యంతరం లేదని మేయర్ పేర్కొన్నారు. ప్రజలు జనసేన పార్టీ నమ్మే పరిస్థితుల్లో లేరని తెలంగాణలో బర్రెలక్క కు వచ్చిన ఓట్లు జనసేనకి రాలేదని ఎద్దేవా చేశారు.



**తప్పు జరుగుతోందని చెప్పిందే మేము - డిప్యూటీ మేయర్ కోగటం**

జనసేన నాయకులు కంటే ముందుగా ఎన్టీఆర్ మార్గ్ ప్లాంటేషన్ పనుల్లో తప్పు జరుగుతోందని కౌన్సిల్ సమావేశంలో మేమే ప్రతిపక్షమై అధికారులు నిలదీశామని కోగ టం విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు గత టిడిపి హయాంలో మాదిరిగానే కొందరు అధి కారులు అవినీతికి పాల్పడాలని చూస్తే వారిని అడ్డుకున్నామన్నారు. సాధారణ నిధులు వినియోగంలో గత ప్రభుత్వం కంటే మా వైసీపీ పాలకవర్గం ఏర్పడిన రెండన్నార ఏళ్ల లో ఎక్కువగా సద్వినియోగం చేసి అభివృద్ధి చేశామో చెప్పటానికి ఏ విచారణకైనా సిద్ధమ న్నారు. నగరపాలక సంస్థలు ఏ ఒక్క పైసా దుర్వినియోగం చేయడానికి మా పాలకవర్గం చోటు ఇవ్వలేదన్నారు.

**మా బ్లడ్‌లో అవినీతికి చోటు లేదు - సైపుల్ల బేగ్**

మా పాలకవర్గం మేయర్లకు, కార్పొరేటర్లకు మా బ్లడ్ లో అవినీతికి చోటు లేదని అభివృద్ధి మాత్రమే తమకు తెలుసు అన్నారు. జిల్లా మైనార్టీ అధ్యక్షులు సైపుల్ల బేగ్ పేర్కొన్నారు. ఎక్కడ కొంచెం తప్పు జరిగిన అధికార పక్షమే, ప్రతిపక్ష గొంతుగా మారి తప్పులు జరగకుండా ముందు జాగ్రత్త తీసుకుంటు న్నామన్నారు. అంతేకానీ జనసేన నాయకులు చెప్పితే తెలుసుకునే పరిస్థితుల్లో లేమని హెచ్చరించారు. మూడు నెలల క్రితం జరిగిన ఎన్టీఆర్ మార్గ్ ప్లాంటేషన్ పనులపై ఈరోజు వచ్చి జనసేన నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పాలకవర్గంపై గాని ఎమ్మెల్యే పై గాని అవినీతి చేశారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని సైపుల్ల బేగ్ మరోసారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, ఈషాక్ తదితరులు పాల్గొన్నారు .

# వైసిపి పతనం ఆరంభం

**- జనసేన వైపు ఆకర్షితులవుతున్న యువత, ప్రజలు**

**- టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో అనంత జనసేనలో చేరికలు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ... ప్రజా కంఠక ముఖ్యమంత్రిగా ఖ్యాతి వహించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వ పతనం జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమవుతుందని జనసేన అధ్యక్షులు టి.సి.వరుణ్ అన్నారు. చిత్తశుద్ధి నిబద్ధత కలిగిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై వైయస్సార్ పార్టీ నుంచి ఎస్.నజీర్ ఆధ్వర్యంలో 150 మంది పెద్దలు, యువకులు గురువారం జనసేన పార్టీలోకి చేరారు. స్థానిక సప్తగిరి సర్కిల్లోని పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురము అర్బన్ టి.సి.వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాయలసీమ ప్రాంతీయ మహిళా కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపా ధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య లు పెద్దలు, యువకులకు పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సముచిత స్థానం లభిస్తుం



ది అన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి పనిచేయాలని, స్థానికంగా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తానని టీ.సీ.వరుణ్ యువకులకు సూచించారు. ప్రజా సమస్యలపై ఎక్కడికక్కడ పోరాటాలను ఉధృతం చేయాలని వరుణ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కుమ్మర నాగేంద్ర, కార్యదర్శులు రాపా ధనుంజయ్, కిరణ్ కుమార్, అవుకు విజయకుమార్, ముపూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హుస్సేన్, కార్యదర్శిలు లాల్ స్వామి, కుమ్మర మురళి, అంజి, సంపత్, వడ్డే వెంకటేష్, వెంకటరమణ, ఆకుల అశోక్, వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, వర్షిత, అంజలి అరుణ, మంజుల , నాయకులు చిరు, మల్లేష్, నౌషాద్, వినయ్, హరికృష్ణ, హరి ప్రసాద్, వంశీ, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సిబ్బందితో సమీక్ష

గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మండల వ్యసాయాధికారి కార్యాలయం లో రైతు భరోసా సిబ్బందితో డీఏవో ఉమామహేశ్వరమ్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమామహేశ్వరమ్మ మాట్లాడు తూ రబీ సీజన్లో ఈ పంట నమోదు ఎలా చేయాలో రైతు భరోసా సిబ్బంద్ది వారికి తెలియజేశారు. పీఎం ఎఫ్బి వై రెడ్ గ్రామ్ పంట కోత ప్రయోగాలు చాల జాగ్రత్తగా గా చెయ్యాలి అని చెప్పరు రబీక్ లో ఎరువుల విక్రయాలు చెయ్యాలి అని సూచన చేసారు. అలాగే రైతు భరోసా కేంద్రంలో ఏ ఎరువులు రైతులకు అందు బాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి . సోమశేఖర్, వి.స్రవంతి ఏఈఓ, విహెచ్ఎలు, పాల్గోన్నారు.



## 21న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 21న అనంతపురం ఎన్జీవో హోమ్ లో జరిగే అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవనీ జిల్లా నలుమూలల నుండి వికలాంగులు పాల్గొని విజయవంతం చేయాలని విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఓ పెద్దన్న పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ధరలకు అనుగుణంగా 3000 రూపాయల పెన్షన్ 6000 పెంచాలని బ్యాక్లాగ్ పోస్టులు కోసం వికలాంగుల బడ్జెట్ కోసం వికలాంగుల స్కూటీ ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి వికలాం గులకు కొత్త పెన్షన్ ఇవ్వాలని జగనన్న కాలనీలో వికలాంగులకు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలని విద్యా వైద్య రంగాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని బస్ పాస్ లు ట్రైన్ పాస్ లు ప్రభుత్వ కార్యాల యంలో రాంపులను ఏర్పాటు చేయాలని వికలాంగుల రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం వికలాంగుల పక్షాన ఉండి పోరాటం చేస్తామని పెద్దన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఉమ్మడి జిల్లాల సమన్వయకర్త సామ్రాట్ కేబి మధు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు, విహెచ్పిస్ జిల్లా అధ్యక్షులు సూరప్ప, మరుగుదల సంఘం అధ్యక్షులు మద్దిలేటి, విహెచ్పిఎస్ మహిళ కమిటీ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అయ్యప్పస్వామి బ్రహ్మోత్సవాలు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :



శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి బ్రహ్మోత్సవాలు నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయ అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు నిర్వాహకులు గంగన లక్ష్మీరెడ్డి, కొర్రపాటి శ్రీనివాసులు తెలిపారు. తొలిరోజు 15వ తేదీ శుక్రవారం రాత్రి దేవాలయ శుద్ధితో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని, 16వ తేదీన శనివారం ఉదయం 6 గంటలకు ధ్వజారోహణం ఉంటుందని, అదేరోజు మధ్యాహ్నం మహా పడిపూజ 36 కలశంలతో గురుస్వాములు రేపల్లె తోట శివశంకరరావు, రంగాచారి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకుల్కైన తాము చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే 17న ఆదివారం ఉదయం ఉత్సవ పూజ, సాయంత్రం 5 గంటల నుంచి గ్రామోత్సవం ఉంటుందన్నారు. 18న సోమవారం ఉదయం ఉత్సవ పూజ అనంతరం లక్ష పుష్పార్చన, సాయంత్రం అగ్నిగుండం ప్రవేశం ఉంటుందని తెలిపారు. 19న మంగళవారం ఉదయం ఉత్సవ పూజ, రాత్రి పల్లివేట, 20వ తేదీ బుధవారం ఉదయం ఉత్సవ బలి తదుపరి ఆరాట్టు (చక్రస్నానం) చెరువుకట్ట సుబ్రమణ్యేశ్వర ఆలయం గురుస్వామి ప్రసాద్ నంబూద్రి ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున భక్తాదులందరూ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. పై కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అతిథులుగా ఆలయ పాలక మండలి కార్య నిర్వహణ అధికారి రమేశ్ బాబు, గురుస్వాములు మణిగే ఆంజనేయులు, రామదాసు, పుల్లయ్య, రామ నారాయణ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు ఏఎంసీ శ్రీనివాసులు, గుజ్జల లక్ష్మణ్‌కుమార్, మహేశ్, ఆనందరెడ్డి, రాజశేఖర్, బ్రాహ్మనందరెడ్డి, హర్ష, హరి, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ళపై నిలబడి అంగన్వాడీ సిబ్బంది నిరసన

### – మద్దతు తెలిపిన తెలుగుదేశం నాయకులు



లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం నాడు నిరసన దీక్ష శిబిరం వద్ద అంగన్వాడీ సిబ్బంది మోకాళ్ళ పై న నిలబడి నిరసన తెలిపారు.ఆతరువాత మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతుగా శిబిరం లో కూర్చొని వారి మద్దతు తెలియజేసారు.అంగన్వాడీల యొక్క డిమాండ్ లను వెంటనే తీర్చాలి అని అన్నారు. కానీ మండలం పరిధిలో ని మైదుగోళం పంచాయతీ లోని అంగన్వాడీ కేంద్రం ను స్థానిక గ్రామ రెవిన్యూ అధికారి అంగన్వాడీ కేంద్రం యొక్క బీగలు పగలగొట్టారు. తమ డిమాండ్ లు తీర్చలే కానీ ఈ విధం గా వేరే వారిని అంగన్వాడీ కేంద్రం లో ఉంచితే ఎంత వరకు న్యాయం అని అంగన్వాడి కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడీ నాయకురాలు ధనమ్మ, రూప, భాగ్యమ్మ, సంపూర్ణమ్మ, రాజప్ప, తెలుగుదేశం పార్టీ కన్వి నర్ జయప్ప, ఆనంద్ కుమార్, మారుతి ప్రసాద్, శ్రీరామ రెడ్డి, సిపిఐ శివప్ప పాల్గొన్నారు.

# అంగన్వాడీల ఆందోళనకు సిపిఐ మద్దతు



కుందుర్పి, మేజర్ న్యూస్ : తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు మద్దతు తెలిపారు. సీపీఐ నాయకులు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు హరిదాసు, రఘువీర అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని, బెదిరింపులకు పాల్పడేలా వ్యవహరిస్తున్నటువంటి కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిగ్నేచర్ యాప్‌ను తొలగించి, ఉద్యోగులు రిటైర్మెంట్ నాటికి ఐదులక్షలు ఇస్తూ, వస్తున్న జీవితంలో సగంజీతం పెన్షన్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి శివలింగప్ప, అంగన్వాడీ కార్యకర్తలు భారత పాల్గొన్నారు.

# మోకాళ్లపై తపాలా ఉద్యోగుల నిరసన..

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ పిలుపు మేరకు గురువారం మూడవరోజు సమ్మె నిర్వహించారు. అనంతరం తపాల ఉద్యోగస్తులు మాట్లాడుతూ మేము కోరుతున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వము వెంటనే పరిష్కరించాలని మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. మాతపాలా సిబ్బంది ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందిస్తున్నామని మాకు న్యాయం చేయాలి అని, అంతేకాక మా పని భారం 8 గంటల పైన ఉందని ఆ పని భారాన్ని తగ్గించాలని, మా నాయమైన డిమాండ్లను త్వరలోనే పరిష్కరించాలని మోకాళ్ళపై నిరసన వ్యక్తం చేశారు. లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని తపాలా సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్ల నాయక్, జయరాములు, శివ నంద, గాయత్రీ, శారదమ్మ, శ్వేత, కార్తీక్, ఆనంద్, రఫీ, మస్కాన్ వల్లి, వన్నూరు స్వామి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



# రైతులను విస్మరిస్తే కెసిఆర్‌కు పట్టిన గతే సీఎం జగన్‌కు తప్పదు

### – కలెక్టరేట్ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా కరువు చాయలు అలుముకొని రైతులకు తీవ్రంగా నష్టపోయారని జిల్లాలో కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి అధ్యక్షత వహించగా జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ అనంతపురం మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి, ఏఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,నాగరాజు,రమణయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్,శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి లు హాజరయ్యారు. ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి సి,జాఫర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవక కరువు చాయలు అలముకుంటే, రైతులను ఆదుకునేది పోయి రైతు సమస్యలను విస్మరించా రని,రైతుల పట్లరాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని, తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు వేసి అన్ని విధాల నష్టపోయిన రైతన్న వెంటనే ఆదుకోవాలని పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కూలీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే తెలంగాణలో కేసీఆర్ కు పట్టిన గతే జగన్మోహన్ రెడ్డికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

### – అంగన్వాడీ వర్కర్ల సమ్మెకు ఐఎఫ్‌టియు సంపూర్ణ మద్దతు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో గురువారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐ టియు), ఏపీ ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు), ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్( ఏఐటియు సి) కార్మిక సంఘాల అనుబంధంగా ఉన్న రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత మూడు రోజుల నుండి అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్స్ తహశీల్దార్ కార్యాలయం గేట్ ముందర శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరవధిక సమ్మెను చేయడం జరుగుతున్నది. ఈ సందర్భంగా గురువారం వారి శిబిరాన్ని సందర్శించి వారితో మాట్లాడడం జరిగిందని ఐఎఫ్‌టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్, గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి చిన్నా తెలిపారు. అంగన్వాడీ వర్కర్ల ప్రధాన డిమాండ్లు కనీస వేతనం రూ. 26,000లు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, సర్వీస్‌లో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. అలాగే భీమాను అమలు చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ ను రద్దు చేయాలని, తదితర 10డిమాండ్లతో అంగన్వాడీ వర్కర్లు సమ్మె చేయడం జరుగుతుందన్నారు. పై డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీ వర్కర్లు అనేక రూపాలలో పోరాటాలు చేసి పై సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరిగినది. అయినా రాష్ట్ర ప్రభుత్వం వీరి సమస్యల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం జరుగుతున్నది. పై డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం మీద మూడు నెలల నుండి తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెక్కినట్టు వ్యవహరించడం జరుగుతుందన్నారు. నరేంద్ర మోడీ విధానాలకు, జగన్మోహన్ రెడ్డి యొక్క నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా అంగన్వాడి వర్కర్లు చేస్తున్న సమ్మె పోరాటానికి ఐఎఫ్‌టియు తన సంపూర్ణ మద్దతును తెలుపుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కమిటీ సభ్యులు దేవేంద్ర, సత్తార్, గుంతకల్లు పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిలాన్, భాష, గోపి, ప్రతాప్, జానయ్య, ఆటో రామంజి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్మికుల వినూత్న నిరసన

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు తహశీల్దారు అఫీసు ముందర సిఐటియు అధ్వర్యంలో మొకాలతో నిల్చుకొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మాట్లాడుతూ అంగన్వాడీ కార్మికులకు ముఖ్య మంత్రి తెలంగాణ కంటే ఎక్కువ జీతం, అంగన్వాడీ టీచర్లకు పదోన్నతులు, విధి నిర్వహణలో చనిపోతే కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డులు సంక్షేమ పథకాల కొనసాగింపు, మౌలిక సదుపాయాల కల్పన, కొత్త అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ముఖ్య మంత్రి హామీ తక్షణమే అమలు సెంటర్లను అధికారులు బీగాలు పగలగోడుతున్నారని చిలమత్తూరు మండల కేంద్రంలో ఉన్న సెంటర్ లో విషయన్ని తెలియగా అ సెంటర్ బాద్యులు పార్వతమ్మతో ఒత్తిడి చేయగా ఆ సమయంలో ఆమె అక్కడే కుప్పకులిపోయింది. అక్కడ ఉన్న తోటి కార్మికులు ప్రభుత్వ అసుపత్రికి తరలించడం జరిగింది. కార్మికులను ఒత్తిడి చేస్తున్నారని, ఇలా కార్మికులను భయభ్రాంతులకు గురిచేయడం మంచిది కాదన్నరు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు లక్ష్మి నారయణ, రామ చంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఫిరంగి ప్రవీణ్ కుమార్, అంగాన్ వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు శోభమ్మ, రమా తోలసి, వనజ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ టీచర్ల సమ్మెకు ఎంఆర్సి కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘీభావం

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్ల నిరవదిక సమ్మెలోభాగంగా గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా మండల అంగన్వాడీ టీచర్లు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఆర్సి కాంట్రాక్ట్‌ఉద్యోగలు సంఘీభావం తెలిపారు. అనంతరం ఎంఆర్‌సి కాంట్రాక్ట్ ఉద్యోగులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని, అంగన్వాడీలకు చాలీచాలని జీతాలు ఇస్తున్నారని, అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనము 26 వేల రూపాయలు పెంచాలని, అంగన్వాడీలకు మద్దతు ప్రకటిస్తున్న ఎంఆర్సి కాంట్రాక్ట్ ఉద్యోగులు మేము కూడా ఈ నెల 20 నుంచి సమ్మెకు వెళ్తామని మీకు మేము ఎలాగ మద్దతు ప్రకటించామో మీరు కూడా మాకు అలాగే మద్దతు ప్రకటించాలని తెలిపారు. అలాగేవీరి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని ఎంఆర్‌సి కాంట్రాక్ట్ ఉద్యోగులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి కాంట్రాక్ట్ ఉద్యోగులు శంకర్ నారాయణ, చిరంజీవి, ఎర్రి స్వామి, కృష్ణవేణి, రాముడు కార్యదర్శి సత్యవతి, సెక్టర్ లీడర్లు వరలక్ష్మి, రాధా, తిలోత్తమ, మారుతమ్మ, అలివేలమ్మ, ఈశ్వరమ్మ , కరిబసమ్మ, చంద్రకళ, 62సెంటర్ల టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

